www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 201 | బుధవారం 20, మార్చి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




# తెలంగాణ ఎంపి సీట్లపై సిడబ్ల్యూసి చర్చ

## ఒకటి రెండు రోజుల్లో సీట్ల ప్రకటన


**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మంగళవారం నాడు సమావేశం అయింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర సభ్యులు హాజరయ్యారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో కర్ణాటక, తెలంగాణ , గుజరాత్, మధ్యప్రదేశ్, చండీఘడ్, సిక్కిం , వెస్ట్ బెంగాల్, అండమాన్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల లోక్ సభ అభ్యర్థులపై కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ నుంచి టీపీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఇప్పటి వరకు రెండు జాబితాల్లో 82 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. తెలంగాణలో 17 లోక్ సభ స్థానాల్లో 4 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. 13 పార్లమెంట్ స్థానాలపై నేడు(మంగళవారం) సమావేశంలో చర్చించనున్నారు. సీఈసీ సమావేశంలో తెలంగాణలో దాదాపు 7 నుంచి 9 ఎంపీ స్థానాలపై ఏకాభిప్రాయం వచ్చే అవకాశం ఉంది. రెండ్రోజుల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

# హిందూశక్తిని నాశనం చేసే కుట్ర

- ఇండియా కూటమి తీరుపై మండిపడ్డ మోడీ
- సేలం బిజెపి సభలో కూటమి నేతలపై ఆగ్రహం

7లో



శక్తికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్ష ఇండియా కూటమి మొత్తానికి ఆపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడులోని సేలంలో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ కాంగ్రెస్‌తోపాటు దాని మిత్రపక్షమైన తమిళనాడులోని అధికార డిఎంకె హిందువులకు చెందిన శక్తిని నాశనం చేయాలని చూస్తున్నాయని, అయితే చివరకు ఆ పార్టీలే నాశనమవుతాయని మండిపడ్డారు.



## కెసిఆర్ లక్ష్యంగా రాజకీయ కుట్రలు ..మాజీమంత్రుల విమర్శలు




వార్త 2లో

## సుప్రీంలో కేసు ఉపసంహరించుకున్న కవిత



వార్త 2లో

## ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోల హతం



వార్త 2లో

# ఝార్ఖండ్ గవర్నర్‌కు అదనంగా తెలంగాణ బాధ్యతలు


**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ కొత్త గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్మం ఆమోదించారు. దీంతో గవర్నర్ పోస్ట్ ఖాళీ అయ్యింది. అ క్రమంలో తాత్కాలిక గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్‌గా నియమించే వరకు తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ కొనసాగనున్నారు.

# అకాల వర్షంతో రైతులకు నష్టం

## వెంటనే ఆదుకోవాలన్న హరీష్ రావు



అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసిందన్నారు.

వార్త 2లో



## మా అమ్మను కలిసేందుకు అనుమతించండి

## ఢిల్లీ కోర్టులో కవిత పిటిషన్

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలో మా అమ్మను కలిసేందుకు అనుమతించండి అంటూ న్యాయస్థానాన్ని కవిత అభ్యర్థించారు. తల్లితో పాటు కుమారులను కలుసుకునేందుకు కూడా అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరారు.

వార్త 2లో

# దమ్ముంటే లోకల్ అభ్యర్థిని నిలబెట్టాలి

## సిఎం రేవంత్‌కు ఈటెల సవాల్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



సిఎం రేవంత్ రెడ్డికి నిజంగా దమ్ముంటే మల్కాజిగిరి ప్రాంతం వాడినే ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాలని, బయటివాడిని నిలబెడితే నీ సంగతి చెప్తా అని బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ హెచ్చరించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరితో ఈటలకు ఏం సంబంధం అని రేవంత్ అంటుండు. మరి నీకేం సంబంధం రేవంత్. ఒక ఛాలెంజ్ వేస్తున్నా.. నీకు దమ్ముంటే ఈ ప్రాంతం వాడిని మల్కాజ్‌గిరిలో పోటీ చేయించు. ఈ ప్రాంతంతో సంబంధం ఏంటని అంటున్నావు కదా.. నీకు నిజంగా దమ్ముంటే ఈ ప్రాంతం నుంచి ఒక ఎంపీ అభ్యర్థిని నిలబెట్టు. బయటి వ్యక్తిని నిలబెడితే నీ సంగతి చెప్తాం. రేవంత్‌కు దమ్ము లేదు. అభ్యర్థి కోసం వెతుకుతుండు. రూ. 200 కోట్లు ఖర్చు పెట్టేటోడు కావాలట.

# 'రజాకార్' మూవీకి పన్ను మినహాయింపు ఇవ్వండి..

## రేవంత్ కు బండి సంజయ్ లేఖ

**కరీంనగర్ ,అక్షిత ప్రతినిధి :**



రజాకార్ సినిమాకు పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ బీజేపీ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.. అదేవిధంగా విద్యార్థుల కోసం రజాకార్ సినిమా ప్రత్యేక షోలు వేయించాలని కోరారు. కాగా, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ థియేటర్‌లో చిత్రబృందంతో కలిసి బండి సంజయ్ రజాకార్ సినిమాను వీక్షించారు. అనంతరం ఆయన థియేటర్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటున్న కాంగ్రెస్ నేతలు ఈ సినిమా చూడాలని సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు అందరూ ఈ చిత్రాన్ని చూసి ఒవైసీ పార్టీ ఎలాంటిదో తెలుసుకోవాలని హితవు పలికారు. మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేయాలన్నదే తమ అభిమతం అని ప్రకటించారు.

## కెసిఆర్ సారధ్యంలోనే పనిచేస్తాం



వార్త 2లో



# జితేందర్ రెడ్డికి సత్కారం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి జితేందర్ రెడ్డిని సామాజిక వేత్త,హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు కాశీనాథ్ సత్కరించారు. మంగళవారం డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ కె.కాశీనాథ్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డిని వారి కుటుంబసభ్యులను కలుసుకుని మాట్లాడారు. న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా , తెలంగాణ ప్రభుత్వానికి క్రీడల సలహాదారుగా నియమితులైనందుకు అభినందనలు తెలిపి సత్కరించారు.

## చట్నీస్ హోటళ్లపై ఐటి దాడులు




వార్త 2లో

# కెసిఆర్ లక్ష్యంగా రాజకీయ కుట్రలు

## కవిత అరెస్ట్ ఉద్దేశ్యం ఇదే కనిపిస్తోంది

### మాజీమంత్రుల విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

:బ్యాంక్‌లకు లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారిని వదిలి కేవలం రాజకీయ కక్షతో కెసిఆర్‌ను అణచివేయాలన్న కుట్రతోనే కవితను అరెస్ట్ చేశారని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ టార్గెట్‌గానే ఇవన్నీ జరుగుతున్నాయన్నారు. అధికారంలో ఉన్నామని భయ భ్రాంతులకు గురిచేసి పార్టీలో చేర్చుకుంటామంటే కుదరదన్నారు. అసమానతలు, అణిచివేత ఉన్నందునే నక్సల్ బరి నుంచి తెలంగాణ ఉద్యమం వరకు పుట్టుకొచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ గడ్డపై మరో ఉద్యమం పుట్టడం ఖాయమన్నారు. అన్ని వర్గాలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంది కేసీఆర్ మాత్రమే అని శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విర్రవీగే మాటలు మానుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యలు చేశారు. గత సీఎం కేసిఆర్ తప్పు చేసినట్లు చెప్పడం మూర్ఖత్వమన్నారు. ఎంక్వైరీల పేరుతో గత పథకాలు ఎగ్గొడుతున్నారన్నారు. దళిత బంధు, గొర్రెల పంపిణీ ఆపేశారని మండిపడ్డారు. ఇస్తరో ఇవ్వరో ఆ వర్గాలకు సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా సీఎం చిల్లరగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భాషపై క్రిమినల్ కేసుపెట్టి జైల్‌కు పంపాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

# మహిళలను విచారించడంలో మార్గదర్శకాలు

## సుప్రీంలో కేసు ఉపసంహరించుకున్న కవిత

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఈడీ కేసులో మహిళలను విచారించేందుకు మార్గదర్శకాలను జారీ చేయాలని, అంత వరకూ ఢిల్లీ లిక్కర్ కేసులో తనను అరెస్ట్ చేయవద్దంటూ దాఖలైన పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత (ఓఒఅ ఐజీలతిబిరజీ) తరపు న్యాయవాది ఉపసంహరించుకున్నారు. పిటిషన్ ఉపసంహరణకు జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను అరెస్ట్ చేసినందున గతంలో ఆమె దాఖలు చేసిన పిటిషన్ నిరర్థకం అయినట్లు ఆమె తరుపు న్యాయవాది విక్రమ్ చౌదరి పేర్కొన్నారు. కవిత పిటిషన్ ఉపసంహరణకు ఈడీ తరపు న్యాయవాది ఎస్వీ రాజు అభ్యంతరం తెలపలేదు. కాగా.. తన అరెస్ట్ అక్రమమంటూ దాఖలు చేసిన ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు (ఌాబూస।ప। అనీబీసబి)లో నేడు విచారణ జరిగింది. కవిత తరపున వాదించాల్సిన సీనియర్ కౌన్సిల్ కపిల్ సిబల్ (ఐజూతి ఌాతిశిజీ) వేరే కోర్టులో బిజీగా ఉన్నందున 11 గంటలకు విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. ఈ క్రమంలోనే తన అరెస్ట్‌పై కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై 11 గంటలకు సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది.

# మావోయిస్టులకు భారీ దెబ్బ

## ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోల హతం

**ముంబయి,అక్షిత ప్రతినిధి :**

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు-భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోలు చనిపోయారు. తెలంగాణ సరిహద్దు నుంచి మహారాష్ట్రలోనికి మావోయిస్టులు ప్రవేశిస్తుండగా వారిని భద్రత బలగాలు చుట్టుముట్టాయి. పోలీసుల అలికిడి విన్న మావోలు కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపారు. హతమైన మావోయిస్టులు తెలంగాణ కమిటీకి చెందిన వారిగా గుర్తించారు. మృతి చెందిన మావోలలో ఇద్దరిపై రూ.36 లక్షల రివార్డు ఉన్నట్లు సమాచారం. ఘటనా స్థలంలో నుంచి ఎకె 47 తుపాకులు, మందుగుండు సామాగ్రి, సాహిత్య పుస్తకాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతులలో మంచిర్యాల డివిజన్ కమిటీ సెక్రటరీ వర్గీస్, చెన్నూరు ఏరియా కమిటీ సెక్రటరీ మగ్తూ, కుర్సంగ్ రాజు, కుడిమెట్ట వెంకటేశ్‌లుగా గుర్తించారు.

# కెసిఆర్ సారథ్యంలోనే పనిచేస్తాం

## పార్టీ మారపు ప్రచారంపై మండిపడ్డ ఎర్రబెల్లి

## ఆకురాలే కాలమన్న మాజీ ఎమ్మెల్యే వినయ్

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

కేసీఆర్ సారథ్యంలో పార్టీ కోసం ఒక సైనికుడిగా పనిచేస్తానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్నట్లుగా దుష్ప్రచారం జరుగుతోం దని కొట్టిపారేశారు. తనకు పార్టీ మారే ఉద్దేశం లేదన్నారు. బీజేపీలోకి వెళ్తున్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని..బీఆర్ఎస్ కార్యకర్తలను తప్పుదోవ పట్టించేందుకు ఇలా ప్రయత్నిస్తు న్నారని చెప్పారు. క్యాడర్ అవన్నీ నమ్మవద్దని ఎర్రబెల్లి సూచించారు. ఆనాడు వైఎస్సార్ ఎన్నో ఇబ్బందులు పెట్టిన తాను పార్టీ మారలేదని చెప్పారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్రావు ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎర్రబెల్లి స్పందించారు. అసలు ప్రణీత రావు ఎవరో కుడా తెలియదన్నారు. నా పేరు చెప్పాలని ప్రణీత రావు మీద అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. బిజినెస్, ల్యాండ్ దందాలు, తప్పుడు పనులు చేసే నాయకులు అధికార పార్టీలోకి పోతున్నారని ఎర్రబెల్లి విమర్శించారు. కాంగ్రెస్ వంద రోజుల పాలన ఫెయిల్ అయిందని ప్రజలు అనుకుంటున్నారని ఎర్రబెల్లి చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటిలు అమలు చేయలేదని.. ఎన్నికల కోసమే డ్రామా చేశారని ఆరోపించారు. కనీసం కేసీఆర్ పెట్టిన పథకాలు కూడా అమలు చేయట్లేదని విమర్శించారు. మాయ మాటలు చెప్పడం, మోసాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటేనని ఎర్రబెల్లి.అన్నారు. మండే వేసవిలో కూడా చెరువులు నింపిన మహానుభావుడు కేసీఆర్ అని ఎర్రబెల్లి కొనియాడారు. నాయకులు పోయినంత మాత్రాన ఏమి కాదని.. కార్యకర్తలు దైర్యంగా ఉండాలన్నారు. కార్యకర్తలు మీద తప్పుడు కేసులు పెడితే తాము పోలీస్ స్టేషన్ లో కూర్చుంటామని భరోసా ఇచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమన్న ఎర్రబెల్లి... ఎన్టీఆర్ లాంటి నాయకునికి కూడా ఓటమి తప్పలేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీలకు వెళ్లే నాయకులపై బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఫోటోతో గెలిచిన నాయకులు ఇప్పుడు పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీ మారిన నాయకులతో క్యాడర్ పోవట్లేదని చెప్పారు. పచ్చని చెట్టుకు ఎండిపోయిన ఆకులు రాలిపోయినట్టు పోతున్నారని అన్నారు. మళ్ళీ చెట్టు చిగురిస్తుంది, కాయలు కాస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎండి పోయిన పొలాలు, కాలిపోతున్న మోటార్లు కనిపిస్తున్నాయని వినయ్ ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. రాష్ట్రంలోని చోటా భాయ్, కేంద్రంలోని బడా భాయ్ కలిసి కేసీఆర్ మీద కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తాను ఫుల్ టైం పొలిటీషియన్ అని తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని చెప్పారు. పార్ట్ టైం పొలిటీషియన్ లు పార్టీ మారిన వచ్చే నష్టం ఏం లేదని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.

# చట్నీస్ హోటళ్లపై ఐటి దాడులు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

: హైదరాబాద్‌లో ఐటీ దాడులు కలకలం రేపాయి. ప్రముఖ అల్పాహార ఫ్రాంచైజీ చట్నీస్ హోటల్స్‌లో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. హోటళ్లతోపాటు వాటి యజమాని ఇండ్లలోనూ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. సంస్థ యజమామని అట్లూరి పద్మ.. ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిలకు వియ్యంకురాలు కావడం గమనార్హం. ఇటీవలే షర్మిల కుమారుడు రాజారెడ్డితో అట్లూరి పద్మ కుమార్తెకు వివాహం జరిగిన విషయం తెలిసిందే. అదేవిధంగా హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న మేఘనా ఫుడ్స్ ఈటరీస్‌లోనూ ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నట్లు సమాచారం. నగరంతోపాటు బెంగళూరులోనూ ఈ ఫ్రాంచైజీలు ఉన్నాయి. అయితే ఈ దాడులకు సంబంధించి హోటళ్ల యజమానులతోపాటు ఐటీ అధికారులు ఎలాంటి ప్రకటనా చేయలేదు.

# అకాల వర్షంతో రైతులకు నష్టం

## వెంటనే ఆదుకోవాలన్న హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసిందన్నారు. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చిందని చెప్పారు. రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.



'ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసింది. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. వరి, మొక్కజొన్న, జొన్న పంటలతోపాటు బొప్పాయి, మామిడి సహా ఇతర ఉద్యాన పంటలు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. గతంలో అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోతే, అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ గారు స్వయంగా వెళ్లి రైతులను పరామర్శించి భరోసా కల్పించారు. అక్కడికక్కడే ఎకరాకు రూ. 10 వేల నష్టపరిహారం ప్రకటించి అమలు చేశారు. రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. రాజకీయాలు తప్ప, రైతు ప్రయోజనాలు పట్టని కాంగ్రెస్.. ఇప్పటికైనా మేల్కొని అన్నదాతకు అండగా నిలవాలి. జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అచనా వేయడంతో పాటు, ఎకరాకు రూ. 10 వేల నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# మా అమ్మను కలిసేందుకు అనుమతించండి

## ఢిల్లీ కోర్టులో కవిత పిటిషన్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలో మా అమ్మను కలిసేందుకు అనుమతించండి అంటూ న్యాయస్థానాన్ని కవిత అభ్యర్థించారు. తల్లితో పాటు కుమారులను కలుసుకునేందుకు కూడా అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. కవిత అభ్యర్థనకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. తల్లి శోభ, కుమారులు ఆదిత్య, ఆర్య.. సోదరీమణులు అఖిల, సౌమ్య, వినుత.. సోదరుడు ప్రశాంత్ రెడ్డిలను కలుసుకునేందుకు న్యాయస్థానాన్ని కవిత అనుమతి కోరారు. ఈ క్రమంలో తల్లీ, కుమారులు, కుటుంబసభ్యులను కలిసేందుకు కవితను న్యాయస్థానం అనుమతించింది. అయితే.. ఈడీ కస్టడీకి అనుమతించిన శనివారం రోజు భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావు, కజిన్ బ్రదర్స్ పి శ్రీధర్, ప్రణీత్ కుమార్, పీఏ శరత్ చంద్రలను కలుసుకునేందుకు కోర్టు అంగీకరించిన విషయం తెలిసిందే. కస్టడీలో ఉన్న ఏడు రోజుల్లో ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల మధ్య బంధువులను కలుసుకునేందుకు కవితకు న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఎక్కువ మందిని కలవడం వల్ల దర్యాప్తుకు ఆటంకం కలుగుతుందని ఈరోజు కవిత తాజా పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో ముందుగా అనుమతించిన వారిలో కేటీఆర్ పేరుతో పాటు తల్లి, కుమారులు, సోదరీమణులు అఖిల, సౌమ్య, వినుత, సోదరుడు ప్రశాంత్ రెడ్డి కలిసేందుకు అనుమతించాలని కవిత తరపు న్యాయవాదులు తెలిపారు. దీంతో ఆ మేరకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఢిల్లీ మద్యం కేసులో తనను అక్రమంగా అరెస్టు చేశారంటూ కవిత సోమవారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతుండగానే అరెస్ట్ చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీ చేయబోమని కోర్టుకు ఈడీ తరపు న్యాయవాది చెప్పారని గుర్తు చేశారు. కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు భావించి, ఈడీపై తగిన చర్యలు తీసుకోవాలని కవిత తరపున న్యాయవాది ఆన్‌లైన్ పిటిషన్ దాఖలు చేశారు.

# గవర్నర్‌గా రాధాకృష్ణన్ నేడు బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేయడంతో తెలంగాణకు కొత్త గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ (సీపీ రాధాకృష్ణన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కొత్త గా నియమితులైన గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌కు రానున్నారు. రాత్రి 8.20 గంటలకు రాంచీలోని రాజ్ భవన్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 8.40కి స్థానిక బిర్సా ముండా ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి 9.10కి రాంచీ ఎయిర్ పోర్టు నుంచి విమానంలో హైదరాబాద్ కు పయనం అవుతారు. రాత్రి 10.55 గంటలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి రాత్రి 11.35 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ కు చేరుకోనున్నారు. బుధవారం ఉదయం 11:15 నిలకు తెలంగాణ గవర్నర్‌గా సిపి రాధాకృష్ణన్ అదనపు బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముం ఆమోదించారు. అనంతరం తెలంగాణ కొత్త గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్‌గా నియమించే వరకు తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ కొనసాగనున్నారు.

# జెఎంఎంకు కుటుంబంలోనే షాక్

## బిజెపిలో చేరిన శిబు సోరెన్ పెద్ద కోడలు

**రాంచీ, అక్షిత ప్రతినిధి :**

:జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత శిబు సోరెన్ పెద్ద కోడలు సీత సోరెన్ మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. జేఎంఎం పార్టీకి రాజీనామా చేసిన కొన్ని గంటల్లోనే ఆమె కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. మరికొన్ని రోజుల్లో లోక్‌సభ ఎన్నికలు, వచ్చే ఏడాది జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సీత సోరెన్ పార్టీ మార్పు చర్చనీయాంశంగా మారింది. కాగా జేఎమ్ఎమ్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సీతా సోరెన్ శిబు సోరెన్ పెద్ద కుమారుడు దుర్గా సోరెన్ సతీమణి. జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ వదిన అవుతుంది. అనారోగ్యంతో దుర్గా సోరెన్ 2009లో మరణించారు. అప్పుడు ఆయన వయసు 39 ఏళ్లు. అయితే భర్త మరణానంతరం తనను, తన కుటుంబాన్ని సోరెన్ కుటుంబ సభ్యులు పక్కన పెట్టారని ఆరోపిస్తూ మంగళవారం జేఎమ్ఎమ్ పార్టీకి సీత రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. పార్టీలోని అన్ని పదవులకు, జార్ఖండ్ అసెంబ్లీలోని జామా స్థానానికి కూడా ఆమె రాజీనామా చేశారు. 'కుటుంబంలోనే కాదు పార్టీలో తగిన గౌరవం దక్కడం లేదని తాను నిర్లక్ష్యానికి గురవుతున్నానని ఆరోపించారు. తనకు, తన కుతూళ్లకు వ్యతిరేకంగా పార్టీలో కుట్ర జరుగుతోందని ఆరోపించారు.. ప్రాథమిక సూత్రాలకు విరుద్ధంగా పార్టీ నడుస్తోందని విమర్శించారు. అయిష్టంగానే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు మామ శిబు సోరెన్‌కు రాసిన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ సభ్యులు, కుటుంబం తమను వేరు చేసే విధంగా వ్యవహరించడం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు.

# నన్ను గెలిపించిండి.. మీ గొంతుకనైతా

## వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపించమని ప్రజలందరిని కోరుకుంటున్నట్లు ఎంపి అభ్యర్థి కడియం కావ్య కోరారు. తనను గెలిపిస్తే మీ అందరి గొంతుకగా నేను ఢిల్లీలో మాట్లాడుతాను అని ఎంపీ అభ్యర్థి కడియం కావ్య తెలిపారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం కావ్య మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్. బీజేపీ కొత్తగా వచ్చిన పార్టీ కాదు.. గత పదేండ్ల నుంచి తెలంగాణకు అన్యాయం చేస్తూనే వస్తోంది. కాంగ్రెస్, బీజేపీకి చెందిన ఎంపీలు వారి నాయకత్వం ప్రకారం నడుచుకుంటారు. వారికి వేరే ప్రయోజనాలు ఉంటాయి. కానీ బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్‌కు మాత్రం వేరే ప్రయోజనాలు లేవు. ఆయన కేవలం రాష్ట్రం కోసం పోరాడారు. తెలంగాణను సాధించారని కడియం కావ్య తెలిపారు. బిఆర్ఎస్‌కు తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. ఇది గమనించి తనను గెలిపించాలని ఆమె కోరారు.

# తొలగించాల్సిందే.. నిమ్మగడ్డ రమేష్ కుమార్

## సిఎం ఫోటోలు..కటౌట్లు

**అంబేద్కర్ కోనసీమ, అక్షిత ప్రతినిధి :**

ఏపీలో ఎన్నికల నిబంధనలు అమలు కావడం లేదని మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలమూరు మండలం జొన్నాడలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ప్రాంతంలో ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిల భారీ కటౌట్ తొలగించకపోవటంపై ఆయన మండిపడ్డారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... జొన్నాడలో చెక్ పోస్ట్‌కి సమీపంలో ఉన్న వైసీపీ భారీ కటౌట్‌ను అధికారులు ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్న సంఘటనలను పౌర సంఘాలు ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా నిరసిస్తున్నారని.. ఇది సిగ్గుపడాల్సిన విషయమని చెప్పారు. రేషన్ వాహనాలపై ముఖ్యమంత్రి ఫోటోలు ఎక్కడ కూడా తొలగించట్లేదని ఫిర్యాదులు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్నాయని చెప్పారు. ధ్రువీకరణ పత్రాల మీద ముఖ్యమంత్రి పేరు కొనసాగడం శోచనీయమన్నారు. పిల్లల స్కూల్ బ్యాగ్ మీద ముఖ్యమంత్రి ఫోటోలు ఉన్నాయని అన్నారు. పంట పొలాల్లో వేసే రాళ్లమీద కూడా ముఖ్యమంత్రి ఫోటోలు ఉన్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాష్ట్రంలో ఎన్నికల నియామావళి ఉల్లంఘన జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా అధికారులు స్వతంత్రంగా ధైర్యంగా ఎన్నికల నియమావళి అమలుచేయాలని చెప్పారు.

# గోడకూలి బాలుడు మృతి

**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :**

జగిత్యాల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గోడకూలి నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు. అ విషాదకర సంఘటన మేడిపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..మేడిపల్లిలోని పౌల్ట్రీ ఫాం నిర్మాణ పనులు జరుగుతుండగా కాంక్రిట్ మిక్సర్ వాహనం ఢీకొనడంతో గోడ కూలిపోయింది. అయితే గోడకు అవతలి వైపు ఆడుకుంటున్న బాలుడిపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడి మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చెత్తకుప్పలో జర్నలిస్ట్ హౌసింగ్ ఫైల్

## అధికారుల తీరుపై మండిపడ్డ కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, అక్షిత ప్రతినిధి :**

కలెక్టరేట్ లో భద్రంగా ఉండాల్సిన జర్నలిస్ట్ ల హౌస్ సైట్స్ ఫైల్ చెత్త కుప్పలో దొరకడంపై టిడిపి నేత కొల్లు రవీంద్ర స్పందించారు. ఈ ఘటనపై మంగళవారం కలెక్టరేట్ లో సమాచార శాఖ డీడీని కలిసి ఆయన వివరణ కోరారు. మచిలీపట్నంలో చోటుచేసుకున్న ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రవీంద్ర మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బాధ్యాతారాహిత్యంగా వ్యవహరిస్తే ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని డీడీని హెచ్చరించారు. అయితే ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారని డీడీ తెలిపారని రవీంద్ర అన్నారు. డీడీ పని తీరుపై కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మోడీవన్నీ చిల్లర రాజకీయాలు గల్లీ లీడర్ల వ్యవహరిస్తున్నారు

## కవితపై ఆరోపణలను ఖండించిన గొంగిడి సునీత

**హైదరాబాద్,**

ప్రధాని దేశ నాయకుడిగా కాకుండా గల్లీ నేతగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేత గొంగిడి సునీత అన్నారు. ఎలాంటి సాక్షాధారాలు లేకుండా ఎమమెల్సీ కవితపై నింద వేయడం సరికాదని సూచించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం గొంగిడి సునీత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. దేశాన్ని దోచుకున్నోళ్లకు చేయూత నిచ్చిందే మోదీ అని గొంగిడి సునీత అన్నారు. రాష్టాల్లో ప్రభుత్వాలను కూల్చడం మోదీకి అలవాటు అని విమర్శించారు. వందల ప్రాణాలను బలి తీసుకున్న మోదీకి కవితను జైలుకు పంపించడం చిన్న విషయమని అన్నారు. వ్యతిరేకించిన వారిని ఇబ్బంది పెట్టడమే మోదీ నైజమని ఆరోపించారు. బీజేపీలో చేరిన వారు పవిత్రులైపోతున్నారని అన్నారు. ప్రాంతీయ పార్టీలను కబలించే కుట్ర జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ వచ్చే ముందు ఈడీ, సీబీఐ వస్తాయని విమర్శించారు. మోదీ పాలన దేశం భ్రష్టు పట్టిందని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కవితపై పెట్టిన కేసు మోదీ కేసు అని గొంగిడి సునీత విమర్శించారు. మహిళలను ఉద్యమం వైపు మళ్లించింది కవితే అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కవితది ప్రత్యేక స్థానమని స్పష్టం చేశారు.

# లంచం తీసుకుంటూ దొరికిన ఇంజనీర్

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ వర్క్ ఆర్డర్ కోసం రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఎన్టీఆర్ జిల్లా విజయవాడ మునిసి పల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ ఏఈ తోట ఈశ్వర్‌కు మార్ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఈశ్వర్‌కుమార్ డివిజన్?4 వెహికల్ డిపో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఏఈగా పని చేస్తున్నాడు. కార్పొరేషన్ పరిధిలోని న్యూ అజిత్‌సింగ్‌న గర్‌కు చెందిన ఏఎస్ ఎకో మేనేజ్‌మెంట్ ఇంజనీరింగ్ సొల్యూవిషన్ యజమాని షేక్ సద్దాంహుస్సేన్ నగరంలో లాస్టిక్ వ్యర్థాలను సేకరించే వర్క్ ఆర్డర్ కోసం అగ్రిమెంట్ ప్రాసెస్ చేయాలని డివిజన్?4 వెహికల్ డిపో ఈఈ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. అగ్రిమెంట్ ప్రాసెస్ కోసం రూ.50 వేలను ఇవ్వాలని ఈశ్వర్‌కుమార్ పట్టుబట్టాడు. దీంతో సద్దాంహుస్సేన్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.

# విద్యార్థినిని హింసించిన పాఠశాలను రద్దు చేయండి....విద్యార్థి సంఘాల ఫిర్యాదు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ జిల్లా కరీమాబాద్ ఎస్,ఆర్, ఆర్, తోట ప్రాంతం లోని వాణి విద్యానికేతన్ లో నాలుగో తరగతిని చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని చితకబాదిన సంఘటనపై విచారణ జరిపి విద్యార్థినికి న్యాయం చేయాలని సంబంధిత జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారి చక్రవర్తి ఫిర్యాదు ద్వారా కోరారు. అదే విధంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఆటస్థలం ఫైర్ సేఫ్టీ క్వాలిఫై టీచర్ , మరియు ఒక బ్రాంచ్ కే పర్మిషన్ ఉంటే మరొక బ్రాంచ్ పేరుతో అడ్మిషన్ చేసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక డబ్బులు వసూలు చేస్తున్న వాణి విద్యానికేతనం యాజమాన్యం చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేయవలసిందిగా వారు డిమాండ్ చేశారులి.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఏఐఎఫ్డీఎస్ గడ్డం నాగార్జున, ఏఐఎస్ఎఫ్ ల్యాదల్ల శరత్, ఎస్,ఎఫ్,ఐ యార ప్రశాంత్, బొట్ల నరేష్, చుక్క ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పార్టీ మారడం లేదు, బిఆర్ఎస్ లోనే ఉంటాను - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



తాను పార్టీ మారడం లేదని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. తాను బిజెపి లో చేరుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని కొట్టి పారేశారు.నా పైన కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పార్టీ కోసం ఒక సైనికుడిగా పని చేస్తాను. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని బలాహీనపర్చాలని ఇలాంటి దుష్ప్రచారం నాపైన చేస్తున్నారని ఆయన అన్నారు. కార్యకర్తలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు చేసే దుష్ప్రచారాలని నమ్మవద్దు అని ఆయన తెలిపారు.

# బహుజనుల ద్రోహి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## - బిఎస్పి జనంపల్లి గ్రామ అధ్యక్షులు వంగల నవీన్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



బహుజనుల ద్రోహి..వ్యక్తిగత ప్రయోజనాల కోసం బహుజన సమాజ్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని మండిపడ్డారు, బిఎస్పి జనంపల్లి గ్రామ అధ్యక్షులు వంగల నవీన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో నవీన్ మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనులకు తీరని అన్యాయం చేసినప్పటికీ ఏ ఒక్కరం అధైర్య పడబోమని కాన్షిరాం స్ఫూర్తితో ముందుకు వెళ్తామని అని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త బహుజన రాజ్యా ధికార దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎవరో వచ్చి స్వార్థ ప్రయోజనాల కోసం బహుజన సమాజ్ పార్టీని, ధ్యేయా న్ని తాకట్టు పెట్టాలని చూస్తే చేతులు కట్టుకుని కూర్చోమని ఒక్కరు పోతే వెయ్యి మంది కాన్సిరాములు తయారవుతారని బహుజన సమాజ్ పార్టీని నడిపిస్తారని అన్నారు.

# నాయి బ్రాహ్మణుల ప్రేమకు శిరస్సు వంచి నమస్కరిస్తున్న -మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్...

**వరంగల్,అక్షిత బ్యూరో:**



వరంగల్ తూర్పు లో నాయి బ్రాహ్మణ సంఘం వరంగల్ తూర్పు అధ్యక్షుడు ఎలకంటి సతీష్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నాయి బ్రాహ్మణ వారి కాకతీయ పరపతి సంఘం 2వ వార్షికోత్సవ%శీ% సభకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతు తన ఎన్నికల సమయంలో నాయి బ్రాహ్మణులు తన మీద చూపించిన ప్రేమను మరువలేననీ,మీరు తన కోసం పడ్డ కష్టానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్ననని నాయి బ్రాహ్మణుల అభివృద్ధి కి కృషి చేసానని, కావలిసిన అవసరలపై ఎంతైనా కొట్లాడతాననీ రానున్న రోజుల్లో మంచి పరిణామాలు జరుగబోతాయని ఎవరు కూడా అధైర్య పడకండనీ మాజీ ఎమ్మెల్యే నరేందర్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్, వివిధ జిల్లాల సభ్యులు, వరంగల్ తూర్పు నాయి బ్రాహ్మణలు పాల్గొన్నారు.

# పర్యావరణ క్యాలెండర్ ఆవిష్కరించిన పర్యావరణ ఇంజనీర్ పి.సురేష్ బాబు

**నల్లగొండ అక్షిత బ్యూరో**



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం (ఐ ఈ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం నల్లగొండ పర్యావరణ ఇంజనీర్ పి.సురేష్ బాబు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పర్యావరణ అంశాలతో కూడిన ప్రకృతి దినాలను పొందుపరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యకర్త జీడిమెట్ల రవీందర్ ,సహాయ పర్యావరణ ఇంజనీర్ ఎండి సజీనా బేగం, సహాయ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.పురుషోత్తం రెడ్డి, డాక్టర్ యం.రామకృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది రహీమ, కె.నాగరాజు, విజిత, తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

నిన్నటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ లోని మార్కజీ హై స్కూల్ లో పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యం పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలను నో సెల్ ఫోన్ జోన్ గా పరిగణలోనికి తీసుకుపోవడంతో పాటు పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# మైనర్ కు బైక్ ఇచ్చిన తండ్రికి జైలు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మైనార్టీ తీరని కుమారుడికి బైక్ ఇచ్చిన తండ్రికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు ఈనెల 8న హనుమకొండ తెలంగాణ జంక్షన్ వద్ద తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి మహబూబాబాద్ జిల్లా మరిపెడ చిన్న గూడూరు కు చెందిన 14 ఏళ్ల అబ్బాయి బైక్ నడుపుతూ పట్టుబడ్డారు బాలుడికి వాహనం ఇచ్చిన కారణంగా తండ్రికి సురేష్ కు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు రెండు రోజుల శిక్ష విధిస్తూ న్యాయమూర్తి వీరస్వామి తీర్పునిచ్చారు.

# ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

## మాదిగల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలి

## టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిర్శనోళ్ల బాలరాజు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల సంక్షేమానికి కృషి చేయాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిర్శనోళ్ల బాలరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిధికా ఇన్ హెటల్లో టిఎమ్ఆర్పీఎస్ రాష్ట్రస్థాయి భవిష్యత్తు కార్యచరణ సమావేశం టీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ అధ్యక్షతనజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల గా కేంద్రం ఎస్సీ వర్గీకరణకై పాలకులు అనేక కమిటీలు వేస్తూ కాలయాపన చేసిందని ఇంతవరకు అతీగతి లేదని దుయ్యబట్టారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో మాదిగలకు రెండు ఎంపీ సీట్లు కేటాయించాలని కోరారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకం, అభయహస్తం పథకం అమలు చేయడంలో పారిశుద్ధ్య కార్మికుల ఆదుకోవడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయ హస్తంపథకం ప్రతి మాదిగకు 12 లక్షల రూపాయలు చేయాలని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. టిఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులుగా చెప్పుకునే తప్పెట్ల శ్రీరాములు సూర్యాపేట జిల్లా కేంద్రానికి పరిమితం అయ్యాడని జాతీయ అధ్యక్షులు అంటే హైదరాబాద్, ఢిల్లీ, వంటి నగరాలకు వెళ్లి మాదిగల హక్కులు, ఎస్సీ వర్గీకరణ సాధనకై పోరాటం చేయాలి కానీ మహిళా జాతీయ అధ్యక్షురాలు నిత్యజీవక్క మరణించిన అనంతరం జాతీయ కమిటీ జాతీయ కమిటీ లేదని ఇటీవల టి ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులపై శ్రీరాములు మాదిగ అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. టిఎమ్మారిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో మాదిగల హక్కుల సాధనకై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టిఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషపంగు సత్యం, రాష్ట్ర నాయకులు కొండగడుపుల సూరయ్య మాదిగ, జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు పాతకోట్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్, సూర్యాపేట నియోజకవర్గ ఇంఛార్జీ పిడమర్తి కమల్, ఆత్మకూరు ఎస్ మండల నాయకులు ములకలపల్లి కోటయ్య, నకిరే కంటి వెంకన్న, రాంబాబు, కత్తి గురవయ్య, బచ్చలకూరి సైదులు, లకపాక నాగరాజు, నర్ర మేరీ, బొల్లె సుమలత, ఎల్లమ్మ, బొల్లె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం చెక్ పోస్ట్ ను సందర్శించిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చెక్ పోస్ట్ ఏర్పాటుకు పోలీసులు సిద్ధమైనారు. ఇందులో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మహేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించ్చారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ ఏర్పాట్లతో పాటు, తనిఖీలు నిర్వహించాల్సిన తీరును పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

# రామ సురేందర్ నగర్ (జక్కలోద్ది) గుడిసెవాసులకు మౌలిక వసతులు కల్పించండి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఖిలా వరంగల్ మండల్ శివనగర్ లోని జక్కులోద్ది సిపిఐ జిల్లా కార్యాలయం లో రామ సందీప్ అధ్యక్షతనజరిగిన సమావేశం కి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పాల్గొనీ మాట్లాడుతు రామ సురేందర్ నగర్ (జక్కలోద్ది) ఏళ్ళ తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకొని చీకట్లో, మురుగులో నివాసం ఉంటున్న జక్కలోద్ది గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించలని సిపిఐ జిల్లా కార్యదర్శి అన్నారు. పార్టీ జిల్లా సహాయకార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాదారు. కార్యక్రమంలో సిపిఐ రామ సురేందర్ కేంద్ర సెక్రటరీ గజ్జ చందు కమిటీ సభ్యులు కొత్తూరు అనీల్ వెంకటేశ్వర్లు యాకయ్య,దసరాపు అనీల్, కోటేశ్వర్, లక్ష్మణ్ రత్న అనూష కూన రాధికా ఉమ ప్రమీల పాల్గొన్నారు.



# మాతృవియోగం చెందిన సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన కారింగుల అంజన్ గౌడ్.


**కోదాడ అక్షిత ప్రతినిధి**

సీనియర్ జర్నలిస్టు రామకృష్ణకు( ఆర్కే) మాతృమూర్తి మంగళవారం అనారోగ్యంతో కన్నుమూశారు విషయం తెలుసుకున్న టి యు డబ్ల్యు జే హెచ్ 143 జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు.. పట్టణంలో రామక్రిష్ణ నివాసానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు,ఈ సందర్భంగా అంజన్ గౌడ్ మాట్లాడుతూ.. సీనియర్ పాత్రికేయులు వార్త విలేకరి రామకృష్ణ మాతృమూర్తి మృతి చెందడం చాలా బాధాకరమని అలాగే రామకృష్ణకు జర్నలిస్టులంతా అండగా ఉంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, అనంతరం రామక్రిష్ణ మాతృమూర్తి పార్టీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో, సీనియర్ జర్నలిస్టులు కోట రాంబాబు, సోమపంగు గణేష్,మకిరికంటి లక్ష్మణ్ , తంగేళ్లపల్లి లక్ష్మణ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడమర్తి గాంధీ, ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారి చీమ చంద్రశేఖర్, నజీర్, మాతంగి సైదులు, లింగయ్య, రాయల వెంకన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల రోడ్డు షోలకు సెలవు రోజుల్లోనే నిర్దేశిత ప్రాంతాల్లోనే అనుమతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



ఆస్పత్రులు, ట్రామాకేర్, బ్లడ్ బ్యాంక్లున్న ప్రాంతాల్లో నో రోడ్డు షో. ఇదే కాకుండా ఇతర సమయాల్లోను ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు షో చేస్తామన్నా నిబంధనలకు విరుద్ధంగా అనుమతి ఇవ్వడం కుదరదనీ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యంగా టీచర్లు ఫొటోలు దిగినా చర్యలే

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో విద్యాశాఖ పలు ఆదేశాలిచ్చింది. టీచర్లు, ఉద్యోగులు కోడ్ కు అనుగుణంగా నడుచుకోవాలని సూచించింది. కోడ్ సమయంలో అధికారుల అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ ను విడిచివెళ్లొద్దని సూచించింది. ఇక టీచర్లు, ఉద్యోగులు.. రాజ కీయ నాయకులను కలవొద్దని, ఫొటోలు దిగరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీల్లో పాల్గొనవద్దని తెలిపింది. సోషల్ మీడియాలో రాజకీయపరమైన పోస్టులు పెట్టరాదని హెచ్చరించింది. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై సీసీఏ రూల్స్ ప్రకారం చర్య లుంటాయని అధికారులు హెచ్చరించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# తెలుగు రాష్ట్రాల్లో మోడీ జోష్




సార్వత్రిక ఎన్నికల నగారా మోగడం ఆలస్యం..బిజెపి రంగంలోకి దూకింది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో మోడీ పర్యటనతో జోష్ నింపింది. ఏకకాలంలో రెండు రాష్ట్రాల్లో మోడీ సభలు విజయవంతం అయ్యాయి. మల్కాజిగిరిలో రోడ్ షోతో మొదలు, నాగర్ కర్నూలు, జగిత్యాలలో భారీ బహిరంగ సభలు నిర్వహిం చారు. అలాగే ఎపిలో కూడా మోడీ శంఖారావం పూరించారు. టిడిపి-జనసేన కూటమితో కలసి తొలిసారిగా ఎన్నికల రంగంలోకి దిగారు. మోడీ రాకతో బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అలాగే చేరికలను కూడా బిజెపి ప్రోత్సహిస్తోంది. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరేవారితో బిజెపి కొంత బలం పుంజుకుంది. మోడీ గ్యారెంటీ పేరుతో ఎక్కడికి వెళ్లినా ప్రధాని మోడీ మార్మోగిస్తున్నారు. జైభారత్, జైశ్రీరామ్ నినాదాలు మోగిస్తున్నారు. ప్రజలు కూడా మోడీపట్ల సానుకూలతనే ప్రకటిస్తున్నారు. స్థానికంగా బిజెపికి ఎలాంటి బలం లేకున్నా మోడీ మేనియా ఉందనడంలో సందేహం లేదు. ఇకపోతే సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలతో బిజెపి తీరుగలేని ఆధిపత్యం సాధించింది. బిజెపికి ప్రత్యామ్నాయం అంటూ తొడగొట్టిన పార్టీలన్నీ చతికిల పడ్డాయి. మోడీ, అమిత్ షాల వ్యూహం ముందు ఇప్పుడు ఎవరి వ్యూహం పనిచేయడం లేదు. ఈ క్రమంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాలు ఎలాంటి వ్యూహం అనుసరిస్తాయన్నదే ముఖ్యం. ఎందుకంటే మోడీ వ్యూహం ఇప్పటికే సిద్దం అయి ఉంటుంది. అది ఏంటన్నది త్వరలో బయటకు రానుంది. ఈ క్రమంలో విపక్షం నుంచి ఉమ్మడి ప్రధాని అభ్యర్థిగా ఎవరు ఉంటున్నది ఆసక్తిగా మారింది. కాంగ్రెస్‌తో కలసి ఉమ్మడి ప్రధాని అభ్యర్థిని ప్రకటించే విషయంలో ఏ ఒక్క పార్టీ కూడా ఇప్పటికీ ప్రయత్నాలు మొదలు పెట్టలేదు. ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటు చేస్తామని ప్రకటించిన కెసిఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో చలతికిల పడ్డారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు తరవాత అనూహ్యంగా బీహార్ సిఎం నితీశ్ కుమార్ మరోమారు ఎన్డీఎ గూటికి చేరడంతో ఇండియా కూటమి బలహీనపడింది. ఎపిలో జగన్ ప్రభుత్వం తీరుపై మోడీ తొలిసారిగా ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతిపైనా మోడీ విమర్శలు గుప్పిం చారు. ఈ క్రమంలో మరోసారి పీఠమెక్కడానికి బిజెపి సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికకు ఇదే సరైన సమయం అయినా అది గట్టిగా నిలబడలేక తంటాలు పడుతోంది. ఎన్నికల్లో ఎన్‌డిఎకు గట్టి పోటీ ఇస్తారా లేదా అన్నది చూడాలి. విపక్షాలు ఐక్యతకు కూడా ఇదో పరీక్ష. ఇక్కడి నుంచే ఇక ఉమ్మడి ఎజెండాతో ముందుకు సాగితే సానుకూల అవకాశాలు ఉంటాయి. మోడీని ఎన్నికల్లో మాత్రమే ఎదరించకుండా..మోడీ విధానాలను ఎదరించేందుకు ఇక నిరంతరంగా శ్రమించాల్సిన బాధ్యతను తీసు కుంటే తప్ప ప్రజలు నమ్మరు. అందుకు ప్రాంతీయ పార్టీలు అనుసరించే వ్యూహం ఏంటన్నది మున్ముందు బయటపడనుంది. ఇదిలావుంటే లోక్‌సభ ఎన్నికలు తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలకూ విషమ పరీక్షగా ఉండబోతున్నాయి. దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుస్థిరంగా కొనసాగాలంటే ఆ పార్టీ కనీసం ఓ పది లోక్‌సభ సీట్లు గెలవగలగాలి. లేకుంటే కష్టమే కాగలదు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదగాలంటే ఇప్పుడు ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని కొట్టేయాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీ, తన ఆకాంక్ష నెరవేరాలంటే కనీసం ఐదారు స్థానాలు గెలుచుకోవాలి. మూడు నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన భారత రాష్ట్ర సమితి విచిత్రమైన పరిస్థితిలోకి జారిపోయింది. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం రెండు మూడు స్థానాలైనా గెలుచుకొని సగం పైగా స్థానాలలో ద్వితీయ స్థానంలో నిలబడని పక్షంలో ఆ పార్టీ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. ప్రస్తుత అంచనాల ప్రకారం భారత రాష్ట్ర సమితి ఒకటి రెండు స్థానాలైనా గెలుస్తుంది అన్న ప్రశ్న రాజకీయ పరిశీలకుల నుంచి వినిపిస్తోంది. ఎందుకంటే ఆ పార్టీలో ఇప్పుడు పోటీకి అభ్యర్థులు వెనక్కి తగ్గారు. దక్షిణ తెలంగాణలోని కొన్ని స్థానాలలో ఆ పార్టీ ద్వితీయ స్థానానికే పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రధాన పోటీ కాంగ్రెస్-బీజేపీ మధ్యనే కేంద్రీకృతం అయిందన్న అభిప్రాయం బలంగా వ్యాపిస్తోంది. మరోవైపు బిఆర్‌ఎస్ నుంచి ఎంపిలు, ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. అలాగే సిట్టింగ్ ఎంపీలు కొందరితో పాటు మాజీ ఎంపీలు సైతం పార్టీని వదిలి బీజేపీలో చేరుతున్నారు. ఎన్నికల వరకు ఎమ్మెల్యేలు అందరూ ఐక్యంగా పార్టీకి అండగా ఉంటారా? అన్న సందేహాలు కూడా మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ముఖ్యులతో టచ్‌లోకి వెళ్లారు. దానం లాంటి వారు అడుగేశారు. కాంగ్రెస్ గేట్లు తెరిచిందని సిఎం రేవంత్ ప్రకటించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకొనే విషయంలో ఇంతకాలం విముఖంగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాజాగా మనసు మార్చుకున్నట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం సుస్థిరంగా ఉండాలంటే పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తించారు. గతంలో కేసీఆర్‌కు కూడా ఇలాగే వ్యవహరించి తోవచూపారు. ఇకపోతే జగన్ సర్కార్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన తొలి సభ సక్సెస్ అయ్యింది. ఏపీ సీఎం జగన్ అధికారం, డబ్బు అండతో విర్రవీగుతున్నారని మూడు పార్టీల నేతలు విరుచుకుపడ్డారు. టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలం బొప్పూడిలో ఏర్పాటు చేసిన 'ప్రజాగళం' బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలతో సీఎం జగన్ బినామీలు రూ.40 వేల కోట్లు దోచేశారు. రాష్ట్రం డ్రగ్స్ కు రాజధానిగా మారింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి దిగజారిపోయింది.

# అదానీ లంచాలపై అమెరికా సంస్థ విచారణ..!

## పడిపోయిన షేర్ల విలువ

**న్యూఢిల్లీ :**

భారత్‌లో ఇంధన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో అనుకూలంగా వ్యవహరించేలా అదానీ గ్రూప్ లేదా గౌతం అదానీ సహా కొందరు వ్యక్తులు లంచం ఇవ్వజూపారనే ఆరోపణలపై అమెరికా దర్యాప్తు సంస్థ విచారణ చేపట్టిందని సమాచారం. ఈ విషయమై న్యూయార్క్‌లోని యుఎస్ అటార్నీ జనరల్ ఆఫీస్, జస్టిస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఫ్రాడ్ యూనిట్ విచారణ జరపుతున్నట్లు బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. దీంతో సోమవారం భారత స్టాక్ మార్కెట్లలో అదాని కంపెనీల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఎనర్జీ కంపెనీ అజ్యూర్ పవర్ గ్లోబల్ పైనా దర్యాప్తు జరుగుతుందని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. అదానీ సంస్థ లేదా గౌతం అదానీతో సహా కంపెనీకి చెందిన వ్యక్తులు ఇంధన ప్రాజెక్ట్‌పై అనుకూలమైన నిర్ణయాల కోసం భారత్‌లోని అధికారులకు డబ్బు చెల్లించడంలో పాలుపంచుకున్నారా..? అనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని సమాచారం. అమెరికాలో అదానీ గ్రూప్ లిస్టింగ్ కానప్పటికీ అక్కడి కంపెనీలు అదానీ గ్రూపులో పెట్టుబడులను కలిగి ఉన్నందున అక్కడి సంస్థలు దర్యాప్తు జరపడానికి వీలుంది. కాగా.. తమ ఛైర్మన్‌పై ఎలాంటి విచారణ జరుగుతున్నట్లు తమకు సమాచారం లేదని అదాని గ్రూప్ తెలిపింది. ఈ రిపోర్ట్‌తో అదానీ గ్రూపులోని 10 స్టాక్స్ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో అదాని ఎంటర్‌ప్రైజెస్ 4 శాతం నష్టపోయింది. తుదకు 0.71 శాతం నష్టంతో రూ.3,110 వద్ద




ముగిసింది. అదాని ఓర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదాని విల్మర్, అదాని పవర్, అదాని టోటల్ గ్యాస్, అదాని ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ సూచీలు 2-3 శాతం మధ్య ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. అదాని గ్రూపు తీవ్ర ఆర్థిక అవకతవకలకు పాల్పడుతోందని.. కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకుంటుందని.. విదేశాల్లో అనేక డొల్ల కంపెనీలను కలిగి ఉందని 2023 జనవరిలో అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

# గేట్లు తెరిచిన కాంగ్రెస్

## కెసిఆర్ చూపిన బాటలో పయనం

## బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల చేరికే లక్ష్యం

## పార్లమెంట్‌లో పది స్థానాలు గెలవాలన్న పట్టుదల

**హైదరాబాద్,**

కాంగ్రెస్ గేట్లు తెరిచింది. పార్లమెంట్ ఎన్నికల ముందు వ్యూహాత్మకంగా పార్టీలోకి చేరికలు మొదలయ్యాయి. దానం నాగేందర్, రంజిత్ రెడ్డిలు తొలి అడుగు వేశారు. ఇప్పటికే పసునూరి దయాకర్, కోరేరు కోనప్ప కూడా చేరారు. ప్రధానంగా ఎంపి ఎన్నికల్లో విజయం లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించారు. కెసిఆర్ చూపిన తోవలేనే నడుస్తున్నారు. గతంలో అంటే 2014లో టిఆర్‌ఎస్‌కు 63 మంది ఎమ్మెల్యేలే ఉండేవారు. దీంతో ప్రభుత్వ సుస్థిరత కోసం తెలుగుదేశం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కెసిఆర్ టీఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారు. రాజకీయ పునరేకీకరణ అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ బలం కూడా 64 కావడం విశేషం. ఈ కారణంగా నాడు కేసీఆర్ చూపిన బాటలో ఇప్పుడు తాము కూడా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే తప్పేమిటి అని కాంగ్రెస్ ముఖ్యులు ప్రశ్నిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం జంట నగరాలు, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలలో అత్యధికులు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లోకి వెళ్లారు. చేరికలకు తలుపులు తెరిస్తే గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్‌కు ఒక్క ఎమ్మెల్యే కూడా మిగలకపోవచ్చునని అంటున్నారు. ప్రస్తుతానికి ఇద్దరు మినహా మిగతా వారంతా కాంగ్రెస్‌లో చేరడానికి సుముఖత వ్యక్తంచేస్తున్నారు. తమాషా ఏమిటంటే, గ్రేటర్‌లో గెలిచిన శాసనసభ్యులు అందరూ గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ తరఫున గెలిచి బీఆర్‌ఎస్‌లో చేరినవారే. తాజా సమాచారం ప్రకారం పదిహేను మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌తో పాటు, రంగారెడ్డిలో బిఆర్‌ఎస అత్యధికంగా సీట్లు గెల్చుకోవడంతో ఆ పార్టీ 39 స్థానాల్లో గెలుపొందింది. మేం గేట్లు తెరిస్తే బిఆర్‌ఎస్‌లో ఆ ముగ్గురే మిగులుతారని సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అంటే ఆ ముగ్గురు తప్ప అందరినీ చేర్చుకునే కార్యక్రమం మొదలయ్యిందా అన్నది చూడాలి. లోక్‌సభ ఎన్నికలలోపే ఈ చేరికలు జరిగిపోతే భారత రాష్ట్ర సమితికి కోలుకోలేని దెబ్బ తగలడం ఖాయంగా ఉంది. ఫిరాయింపులకు గతంలో తెర లేపింది కేసీఆరే కనుక ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే పనిచేసినా వారిని ప్రశ్నించే నైతికత వారికి లేదు. ఈ పరిస్థితిని అనుకూలంగా మలచుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. 2014లో అత్తెసరు మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చినందున ఫిరాయింపులను ప్రోత్సహించినా కేసీఆర్‌ను ప్రజలు సమర్థించారు. 2018లో 88 స్థానాలను గెలుచుకున్నప్పటికీ ఫిరాయింపులను ప్రోత్సహించడాన్ని ప్రజలు ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో పార్టీలో చేరడానికి ముందుకొచ్చే శాసనసభ్యులకు తలుపులు తెరవాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వచ్చింది. ఇప్పుడు తాము ఆ పనిచేయకపోతే ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు భారతీయ జనతా పార్టీలో చేరిపోతారని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. దీంతో చేరికలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం పది స్థానాలను గెలవడం కాంగ్రెస్ ముందున్న ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇన్ని సీట్లు గెలిస్తే తప్ప కాంగ్రెస్ పదిలంగా ఉండదు. ఇందుకోసం రేవంత్ రెడ్డి వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నారు. అందుకే పార్లమెంట్ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండంగా ప్రకటించారు. గెలిచినా, గెలవకపోయినా తనదే బాధ్యతని అన్నారు. ఇక భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే, ఆ పార్టీ గత శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను మాత్రమే గెలుచుకున్నప్పటికీ ప్రస్తుతం మంచి ఊపు మీదే ఉంది. దక్షిణ తెలంగాణలో పార్టీ బలహీనంగా ఉన్న విషయాన్ని గమనించిన కమలనాథులు ఆ దిశగా దృష్టి సారించారు. ప్రజల్లో పట్టున్న నాయకులను గుర్తించి ఎంపీ అభ్యర్థులుగా బరిలో దించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఖమ్మం నుంచి జలగం వెంకట్రావ్, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్‌ను పార్టీలో చేర్చుకున్నారు. గత ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు అంతకంటే ఎక్కువ సీట్లు గెలుచుకోవడం కోసం పావులు కదుపుతోంది. ఐదు, అంతకు మించి సీట్లు గెలుచుకోగలిగితే రాష్ట్రంలో బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరిస్తుంది. ఈ క్రమంలో బిఆర్‌ఎస్‌ను బలహీన పరిచే కార్యక్రమంలో వారు కూడా అడుగులు వేస్తున్నారు. కవిత అరెస్ట్‌తో కెసిఆర్, ఆయన కుటుంబం ఆ వైపు దృష్టి సారించింది. ఇప్పుడు పార్టీలో ఏం జరుగుతున్నా పెద్దగా ప్రయత్నాలు చేయడం లేదు. ప్రధాని మోదీ ఇప్పటికే తెలంగాణలో రెండు రోజులు ప్రచారం చేశారు. తెలంగాణలో బలపడితే ఆ తర్వాత ఇతర దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించవచ్చునన్నది కమలనాథుల వ్యూహంగా ఉంది. తెలంగాణలో దూకుడు ప్రదర్శిస్తే మెజారిటీ సీట్లు గెలుచుకోవచ్చునని బిజెపి నేతలు లెక్కలు వేసుకుం టున్నారు.ప్రధాని మోదీ గ్లామర్ అదనపు బలం కనుక లక్ష్య సాధన అసాధ్యం కాదని బీజేపీ నాయకులు నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థతకు గీటురాయి కానుంది. ఇందులో అసలు సిసలు విషమ పరీక్షను కేసీఆర్ ఎదుర్కోబోతున్నారు.



# టిసిఎస్‌లో 2.34 కోట్ల షేర్ల విక్రయం..!

## రూ.9,300 కోట్ల సమీకరణలో టాటా సన్స్




**ముంబయి :**


టాటా గ్రూపులోని అత్యంత కీలకమైన ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లోని 2.34 కోట్ల షేర్లను బ్లాక్ డీల్‌లో విక్రయించే యోచనలో ఉంది. ఒక్కోషేర్‌ను రూ.4,001 ధరతో అమ్మకానికి పెట్టడం ద్వారా రూ.9,362 కోట్ల (1.13 బిలియన్ డాలర్లు) నిధులను సమీకరించాలని టాటా సన్స్ భావిస్తోందని సమాచారం. ఇది టిసిఎస్‌లో 0.65 శాతం వాటాకు సమానం. ఈ షేర్ల విక్రయానికి సిటీ గ్రూప్, జెపి మోర్గాన్ బ్యాంకులను టాటా సన్స్ నియమించినట్లు సమాచారం. టిసిఎస్‌లో టాటా సన్స్ సంస్థకు 72.38 శాతం వాటాలు ఉన్నాయి. 0.65 శాతం వాటాల విక్రయం ద్వారా వచ్చిన నిధులను రుణాల చెల్లింపునకు ఉపయోగించాలని టాటా సన్స్ భావిస్తోందని ఆ వర్గాల సమాచారం. దీనిపై టాటా సన్స్, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు స్పందించడానికి నిరాకరించాయి.

# ఆఫీసుకు రాకపోతే పదోన్నతులుండవ్..

## ఉద్యోగులకు డెల్ వెల్లడి

**న్యూఢిల్లీ :**

కార్యాలయాలకు రాకుండా ఇంకా ఇంటి వద్ద నుంచే పని చేస్తామంటే అలాంటి ఉద్యోగులకు పదోన్నతులు ఉండవని డెల్ స్పష్టం చేసింది. ల్యాప్‌టాప్‌లు తయారు చేసే ఈ కంపెనీలోని ముఖ్యంగా ఐటి విభాగంలో హైబ్రిట్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు వారానికి కనీసం మూడు రోజుల పాటు కార్యాలయాల నుంచి పని చేయాలని డెల్ ఇటీవల ఉద్యోగులకు తెలిపింది. తాజాగా దీన్ని పూర్తి స్థాయిలో ఆఫీసులకు రావాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. రిమోట్ వర్కర్లు పదోన్నతులు రావని, కంపెనీలో అంతర్గతంగా రోల్స్ మార్చేందుకు అనుమతించబోమని కంపెనీ స్పష్టం చేసింది. డెల్ పని గురించే ఆలోచిస్తుందని, ప్రాంతం గురించి కాదని, ప్రతి బృందంలోనూ 10 నుంచి 15 శాతం ఉద్యోగులు రిమోట్ వర్కర్లేనని ఓ సీనియర్ ఉద్యోగి తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగులంతా విధిగా తిరిగి కార్యాలయాల నుంచి పని చేయాలనే నిబంధలను కఠినంగా అమలు చేస్తోన్నట్లు స్పష్టం చేసింది.



## కారులో చెలరేగిన మంటలు
### ప్రయాణికులకు తప్పిన ముప్పు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎండాకాలం వచ్చిందంటే చాలు.. ఎలక్ట్రిక్ వెయికిల్ అయినా పెట్రోల్, డీజిల్ వెయికిల్స్ ఏవైనా మంటలు చెలరేగుతున్నాయి. వేసవి కాలం ప్రారంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. కాబట్టి ఎందుకైనా మంచిది వాహనదారులు అలర్ట్ గా ఉండాలి. కారణాలు ఏవైనా ఈ మధ్య రోడ్డపైనే రన్నింగ్ లో ఉండగానే కారు, ద్విచక్ర వాహనాల్లో మంటలు చెలరేగుతున్న ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. తాజాగా హైదరాబాద్ చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఓ పెట్రోల్ బంక్ ముందు రోడ్డుపై కారు తగలబడిపోయింది. ఉన్నట్టుండి కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన ప్రయాణికులు కారు దిగడంతో ప్రమాదం తప్పింది. ఆ తర్వాత కారులో నుంచి దట్టంగా పొగలు వ్యాపించి... చూస్తుండగానే కారు పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. కారును జేసీబీ సహాయంతో ఘటనా స్థలం నుంచి తీసుకెళ్లారు. లేటెస్ట్ గా హైదరాబాద్ లక్డీకపూల్ లో ఇలాంటి ఘటనే జరిగింది.

## కాంగ్రెస్‌లో చేరిన వైసిపి ఎమ్మెల్యే
### టిక్కెట్ దక్కక పోవడంతో ఆర్థర్ కాంగ్రెస్‌లో చేరిక

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

నంద్యాల జిల్లా నందికొట్కూరు వైసిపి ఎమ్మెల్యే టి.ఆర్థర్ మంగళవారం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాను కప్పి సాదరంగా షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. 2019 ఎన్నికల్లో గెలిచిన ఆర్థర్‌కు వైసిపి ఇటీవల టికెట్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో ఆర్థర్ కాంగ్రెస్‌లోకి చేరారు. రానున్న ఎన్నికల్లో నందికొట్కూరు నుంచి హస్తం పార్టీ తరఫున ఆర్థర్ పోటీ చేసే అవకాశమున్నట్లు తెలుస్తుంది. మొత్తంగా ఎన్నికల ముందు అధికార వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. కర్నూలు జిల్లా నందికొట్కూరు వైసీపీ ఎమ్మెల్యే ఆర్థర్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం నాడు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సమక్షంలో ఆర్థర్ హస్తం గూటికి చేరారు. కండువా కప్పిన షర్మిల పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాగా.. నందికొట్కూర్ నుంచి పోటీచేయడానికి వైసీపీ తరఫున ఆర్థర్‌కు టికెట్ దక్కలేదు. ఈయనకు హ్యాండిచ్చి దారా సుధీర్‌కు టికెట్ వైసీపీ ఇచ్చింది. ఆర్థర్ టికెట్ ఇవ్వొద్దని యువనేత బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ఒకట్రెండు రోజులు తిష్టవేసి మరీ తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తికి టికెట్ ఇప్పించుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. గత ఎన్నికల్లో ఆర్థర్ విజయం కోసం కృషి చేసిన బైరెడ్డి.. ఇప్పుడు రివర్స్ అయ్యారు.

టికెట్ రాకపోవడాన్ని తీవ్ర అవమానంగా భావించిన ఆర్థర్ ఎట్టి పరిస్థితుల్లో వైసీపీని ఓడించి తీరాలని కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో వైఎస్ ఫ్యామిలీతో ఉన్న పరిచయాలతో షర్మిలను సంప్రదించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ నెల 25న కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా రిలీజ్ కానుంది. ఈ జాబితాలో ఆర్థర్ పేరు ఉంటుందని ఆయన అభిమానులు, అనుచరులు ఆశిస్తున్నారు. అయితే టికెట్ హామీతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు తెలుస్తోంది. వాస్తవానికి టీడీపీలో చేరాలని అనుకున్నప్పటికీ ఇక్కడ్నుంచి అభ్యర్థి ఉండటంతో టికెట్ రాదని కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని అభిమానులు చెప్పుకుంటున్నారు.

## ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసు
### చంద్రబాబు బెయిల్ రద్దు విచారణ వాయిదా
### ఏప్రిల్ 16కు వాయిదా వేసిను సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వచ్చే నెలకు సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఏప్రిల్ 16వ తేదీన ఈ పిటిషన్‌పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్టు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం పేర్కొంది. చంద్రబాబు కుటుంబం ఒక డైరీ పెట్టి... అందులో అధికారుల పేర్లు నమోదు చేస్తున్నట్లు చెపుతోందని, తాము అధికారంలోకి వస్తే... అందరిపై చర్యలు తీసుకుంటామని బెదిరిస్తోందని ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్ ప్రధాన ఉద్దేశం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదులను జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. బెయిల్ రద్దు చేయాలని కోరుతున్నట్లు ముకుల్‌రోహత్గి చెప్పారు. స్కిల్ కేసులో బెయిల్ మంజూరు తర్వాత... చాలా పరిణామాలు చోటు చేసుకున్నాయని, నిందితుడి కుటుంబ సభ్యులు అధికారులను, దర్యాప్తు సంస్థను బెదిరిస్తున్నారన్న ముకుల్ రోహత్గి అన్నారు. వెంటనే బెయిల్ రద్దు చేయడానికి అనేక కారణాలు ఉన్నాయని, తక్షణం విచారణ చేపట్టాలని ముకుల్ రోహత్గి కోరారు. కాగా ప్రభుత్వం లేవనెత్తిన ప్రతి అంశానికి తాము సమాధానం ఇస్తామని చంద్రబాబు తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ మూడు వారాల తరువాత చేపట్టనున్నట్లు ప్రకటించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో హైకోర్టు చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ మరోసారి సుప్రీంకోర్టు విచారణ జరుపనుంది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులో తమ వాదనలు, ఆధారాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందన్న అంశాన్ని కోర్టు పరిగణలోకి తీసుకోలేదని సీఐడీ ప్రధానంగా పిటిషన్‌లో పేర్కొంది.

స్కిల్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్ట్ చేయగా.. ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో 50 రోజులకు పైగా రిమాండ్‌లో ఉన్నారు.. ముందు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు.. ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే.. దీంతో. స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టు మెట్లు ఎక్కింది.. ఆ పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం విచారణ జరిగింది. ఈ సందర్భంగా బెయిల్ రద్దుపై ఏప్రిల్ 16న పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంటి.. విచారణను వాయిదా వేసింది.

## వీధికుక్కల బీభత్సం
### ఒకేరోజు ఏడుగురు చిన్నారులపై దాడి

**నాగర్‌కర్నూలు, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో వీధికుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. మనుషులు, పశువులపై దాడి చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా నాగర్‌కర్నూలు జిల్లాలో వీధి కుక్కలు ఒక్క రోజే ఏడుగురుచిన్నారులపై దాడి చేశాయి. గాయపడిన చిన్నారులను హాస్పిటల్స్‌లో చేర్పించారు. కాగా, అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు ఎప్పుడు ఎవరిపైనా దాడి చేస్తాయోనని భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల కట్టడికి చర్యలు తీసుకుకోవాలని కోరుతున్నారు.

## సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు
### చంద్రబాబుకు ఇసి నోటీసులు

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎపి రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్ పై టిడిపి సోషల్ మీడియా అభ్యంతర కర పోస్టులు చేస్తోందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ద్వారా జగన్ వ్యక్తిత్వంపై దాడి చేసే విధంగా ప్రచారం చేస్తోందని ఫిర్యాదులో ఆరోపించారు. అప్పిరెడ్డి ఫిర్యాదు మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి టిడిపి అధినేత చంద్రబాబుకు నోటీసులు ఇచ్చారు. దీంతో 24 గంటల్లోగా అసభ్యకర పోస్టులను తొలగించాలని సీఈవో ఆదేశించారు.

# రాయబరేలిపై బిజెపి వ్యూహాత్మక అడుగులు

### నూపుర్ శర్మన్ బరిలో దింపుతారని ప్రచారం
### రాయబరేలీ కాంగ్రెస్ అభ్యర్థిపై అనిశ్చిత
### అమేథీలో మరోమారు పోటీ చేస్తున్న స్మృతి ఇరానీ



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

యూపిలోని రాయబరేలిపై ఇజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గతంలో సోనియా ప్రాతినిధ్యం వహించిన ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా నుపుర్ శర్మకు ఈ స్థానంలో బీజేపీ టిక్కెట్టు ఇచ్చే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై నుపుర్ శర్మ గత ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో నుపుర్ 31 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఓ టీవీ ఛానెల్‌లో జరిగిన డిబేట్ లో మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇది పెను దుమారం రేపింది. తీవ్ర నిరసనలు వెల్లువెత్తడంతో ఆమెను బీజేపీ పార్టీ నుంచి బహిష్కరించింది. ఈ విషయం అంతర్జాతీయ స్థాయిలోనూ చర్చనీయాంశమైంది. ఈ పరిస్థితుల నడుమ రాయ్‌బరేలీ నుంచి నుపుర్‌కు బీజేపీ టిక్కెట్ ఇస్తుందనే ఊహాగానాలు హాట్ టాపిక్ గా మారాయి. గాంధీ కుటుంబానికి కంచు కోటగా భావిస్తున్న రాయ్ బరేలీలో కాంగ్రెస్ తరఫున బలమైన అభ్యర్థులు లేకపోవడంతో బీజేపీ అభ్యర్థి నుపుర్ శర్మ సునాయాసంగా విజయం సాధిస్తారనే అంచనాలు మొదలయ్యాయి. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తారని గతంలో వార్తలు వచ్చాయి. అయితే దీనిపై ఎలాంటి అధికార ప్రకటన విడుదల కాలేదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 400 కంటే ఎక్కువ సీట్లు గెలవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఇందుకోసం బీజేపీ, మిత్రపక్షాలు ఒక్కో సీటుపై ప్రత్యేక వ్యూహాలు రచిస్తున్నాయి. జనాభా పరంగా దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా నిలిచిన ఉత్తరప్రదేశ్‌లో 80 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. 2019లో ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు మాత్రమే గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి సోనియా గాంధీ విజయం సాధించారు. 2004 నుంచి వరసగా ఎన్నికల్లో గెలుస్తున్నారు. కానీ ఈ ఏడాది లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నారు. అయితే ఈ ఎన్నికలకు ముందే ఆమె రాజ్యసభకు వెళ్లారు. దీంతో బరేలీ భవితవ్యంపై దేశవ్యాప్తంగా చర్చలు మొదలయ్యాయి. ఇన్నాళ్లూ ఉత్తరప్రదేశ్‌లో రాయ్‌బరేలీ, అమేథీ లోక్‌సభ స్థానాలు గాంధీ–నెహ్రూ కుటుంబానికి కంచుకోటలుగా ఉండేవి. కానీ 2019 లోక్‌సభ ఎన్నికల సమయం నుంచి పరిస్థితి మారింది. కంచుకోటకు బీటలువారాయి. ఆ ఎన్నికల్లో అమేథీలో రాహుల్ గాంధీ ఓటమి పాలవగా, సోనియా గాంధీ అతికష్టం మీద రాయ్‌బరేలీ నుంచి గట్టెక్కారు. అయితే అదృష్టావశాత్తూ రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్ నుంచి కూడా పోటీ చేయడంతో అక్కడ గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టగలిగారు. ఇప్పుడు ఆయన కేరళను తన రాజకీయ స్థావరంగా మార్చుకున్నారు. రాయ్‌బరేలీ స్థానం నుంచి లోక్‌సభ ఎంపీగా పనిచేసిన సోనియా గాంధీ ఈసారి ప్రత్యక్ష ఎన్నికలకు దూరమై రాజ్యసభ సభ్యురాలుగా మారారు. అటువంటి పరిస్థితిలో ప్రియాంక గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారని, అలాగే రాహుల్ గాంధీ తన పాత సీటు అమేథీ నుండి కూడా బరిలోకి దిగుతారని ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఇద్దరూ యూపీ నుంచి పోటీ చేయడానికి నిరాకరించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తమ సాంప్రదాయ స్థానాల నుండి గాంధీ కుటుంబంలోని సభ్యులెవరూ రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని స్పష్టమైంది. రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్ నుంచి మాత్రమే పోటీ చేస్తున్నారు. పార్టీ ప్రకటించిన తొలి జాబితాలోనే

ఆయన పేరు వాయనాడ్ నుంచి పేర్కొన్నారు. గాంధీ కుటుంబానికి దూరమైన తర్వాత ఇప్పుడు అందరి దృష్టి అమేథీ, రాయ్ బరేలీ స్థానాలపై పడింది. అక్కణ్ణుంచి ఎవరు పోటీ చేస్తారు? కాంగ్రెస్ ఎవరిని నిలబెడుతుంది? అన్నది ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. నెహ్రూ–గాంధీ కుటుంబానికి అమేథీ, రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాలతో భావోద్వేగ సంబంధం ఉంది. రాయ్‌బరేలీతో నెహ్రూ–గాంధీ కుటుంబానికి నాలుగు తరాల బంధం ఉండగా.. అమేథీ సీటుతో గాంధీ కుటుంబానికి ఉన్న అనుబంధం 1977లో సంజయ్ గాంధీ ఎన్నికలలో పోటీ చేసిన నాటిది. ఫిరోజ్ గాంధీ రాయ్ బరేలీ నుండి ఎన్నికలలో పోటీ చేయడం ద్వారా ఎంపీ అయ్యారు. ఆ తర్వాత ఇందిరా గాంధీ దానిని తన కార్యక్షేత్రంగా చేసుకున్నారు. మొదట సంజయ్ గాంధీ, ఆ తర్వాత రాజీవ్ గాంధీ అమేథీ నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. తాజాగా సోనియా గాంధీ, రాహుల్ అమేథీని తమ కార్యక్షేత్రంగా చేసుకున్నారు. అయితే అమేథీలో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ ఓడిపోయి ఐదేళ్లవుతోంది. కానీ ఆ ఓటమి మిగిల్చిన గాయం నుంచి అటు కాంగ్రెస్, ఇటు గాంధీ కుటుంబం ఇంకా కోలుకోలేదు. దీంతో అమేథీతో గాంధీ కుటుంబానికి ఉన్న అనుబంధం, భావోద్వేగ సంబంధం మునుపటిలా లేదు. అందుకే రాహుల్ గాంధీ ఇప్పుడు వయనాడ్ స్థానం నుంచి మాత్రమే పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. స్వాతంత్ర్యం తరువాత, ఫిరోజ్ గాంధీ రాయ్‌బరేలీ నుండి మొదటి ఎంపీ. దీని తర్వాత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రాయ్‌బరేలీని తన కార్యక్షేత్రంగా చేసుకుని 1967 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. ఆ తర్వాత 1971 ఎన్నికల్లో కూడా ఇందిరా గాంధీ ఇక్కడ నుండి గెలిచారు. కానీ 1977లో ఆమె జనతా పార్టీకి చెందిన రాజనారాయణ చేతిలో ఓడిపోయారు. 1980 లోక్‌సభ ఎన్నికల్లో ఇందిరా గాంధీ రాయ్‌బరేలీతో పాటు నాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని మెదక్ నుంచి కూడా పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించారు. అయితే ఆమె రాయ్‌బరేలీ స్థానానికి రాజీనామా చేసి మెదక్ స్థానం నుంచి ఎంపీగా కొనసాగారు. ఆ తర్వాత ఇందిరా గాంధీ ఎన్నడూ రాయ్ బరేలీ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేయలేదు. అంతేకాదు, గాంధీ కుటుంబంలోని ఏ సభ్యుడు కూడా రాయ్‌బరేలీ స్థానం నుండి సుమారు 43 సంవత్సరాలుగా ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆ కుటుంబానికి కానీ దూరపు బంధువులకు మాత్రమే టిక్కెట్ ఇచ్చింది. ఇప్పుడు రాహుల్ గాంధీ అమేథీలో ఓటమి తర్వాత ఇందిర నడిచిన బాటలోనే నడవాలని భావిస్తున్నారు. ఇందిరాగాంధీ రాయ్‌బరేలీ స్థానాన్ని వదిలిపెట్టిన తర్వాత, అరుణ్ నెహ్రూ కాంగ్రెస్ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి ఎంపీ అయ్యారు. అరుణ్ నెహ్రూ మోతీ లాల్ నెహ్రూ బంధువు భాయ్ శ్యామ్ లాల్ నెహ్రూ మనవడు. ఇదీ గాంధీ కుటుంబానికి ఉన్న అనుబంధం. రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి వచ్చినప్పుడు అరుణ్ నెహ్రూ ఆయనకు సలహాదారుగా ఉన్నారు. కానీ తరువాత కాంగ్రెస్‌ను వీడి వీపీ సింగ్‌తో పాటు చేరారు. అరుణ్ నెహ్రూ 1981, 1984లో రాయ్‌బరేలీ నుంచి ఎంపీ అయ్యారు. ఆయన జనతాదళ్‌లో చేరినప్పుడు కాంగ్రెస్ షీలా కౌల్‌కు టికెట్ ఇచ్చింది. షీలా కౌల్ ఇందిరా గాంధీ మామ భార్య. షీలా కౌల్ 1989, 1991లో రాయ్‌బరేలీ స్థానం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. షీలా కౌల్ తర్వాత, కాంగ్రెస్ 1996లో రాయ్‌బరేలీ నుంచి ఆమె కుమారుడు విక్రమ్ కౌల్‌ను అభ్యర్థిగా చేసింది, కానీ అతను గెలవలేకపోయాడు. దీని తర్వాత 1998లో కాంగ్రెస్ షీలా కౌల్ కుమార్తె దీపా కౌల్‌ను రాయ్‌బరేలీ నుండి అభ్యర్థిగా చేసింది, కానీ ఆమె కూడా గెలవలేకపోయింది. 1999లో కాంగ్రెస్ టిక్కెట్‌పై రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా గెలిచిన కెప్టెన్ సతీష్ శర్మకు కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చింది. కెప్టెన్ శర్మ గాంధీ కుటుంబానికి చెందినవాడు కాదు. కాకపోతే రాజీవ్ గాంధీకి స్నేహితుడు. తనను రాజకీయాల్లోకి రాజీవ్ గాంధీయే తీసుకొచ్చారు. 1991లో రాజీవ్ గాంధీ హత్య తర్వాత అమేథీ లోక్‌సభ స్థానం నుంచి కెప్టెన్

సతీష్ శర్మకు కాంగ్రెస్ టికెట్ లభించింది. ఆ సమయంలో సోనియా గాంధీ రాజకీయాల్లోకి రావడానికి నిరాకరించారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ కెప్టెన్ శర్మను అమేథీ నుండి అభ్యర్థిగా చేసింది. కెప్టెన్ శర్మ 1991, 1996లో అమేథీ నుంచి గెలిచి ఎంపీగా ఉండి కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 1998లో కూడా కెప్టెన్ శర్మ అమేథీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసినా గెలవలేకపోయారు. రాజీవ్ గాంధీ హత్య తర్వాత ఎనిమిదేళ్ల పాటు గాంధీ కుటుంబంలో ఎవరూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఇందిరా గాంధీ రాయ్‌బరేలీ స్థానాన్ని వదిలిపెట్టినప్పుడు, ఆమె తన స్థానంలో రాయ్‌బరేలీ నుంచి బయటి వ్యక్తులను నిలబెట్టకుండా తన బంధువులపై మాత్రమే నమ్మకం పెట్టుకున్నారు. 1999లో సోనియా గాంధీ రాజకీయాల్లోకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అమేథీ ప్రాంతాన్ని తన కార్యక్షేత్రంగా మార్చుకున్నారు. కెప్టెన్ సతీష్ శర్మ అమేథీ స్థానాన్ని వదిలిపెట్టి, రాయ్‌బరేలీని ఎంచుకున్నారు. సోనియా అమేథీ నుంచి ఎంపీగా, కెప్టెన్ శర్మ రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడు, సోనియా గాంధీ అమేథీ సీటును రాహుల్ కోసం వదిలిపెట్టి, తాను స్వయంగా రాయ్ బరేలీకి మారారు. రాహుల్ గాంధీ అమేథీ నుంచి వరుసగా మూడు ఎన్నికల్లో విజయం సాధించగా, సోనియా గాంధీ రాయ్ బరేలీ నుంచి వరుసగా నాలుగు ఎన్నికల్లో విజయం సాధించారు. 2019లో రాహుల్ అమేథీ నుంచి ఓడిపోయినా, సోనియా రాయ్‌బరేలీ నుంచి విజయం సాధించి ఎంపీగా కొనసాగారు. ఈ రెండు స్థానాలను గాంధీ–నెహ్రూ కుటుంబం వదులుకున్న ప్రతి సందర్భంలోనూ సమీప లేదా దూరపు బంధువులను బరిలోకి దింపిన ఆనవాయితీని ఈసారి కొనసాగిస్తారా లేక కొత్త సంస్కృతికి తెరలేపుతారా అన్నది ఆసక్తికరంగా మారింది. 2024లో అమేథీ, రాయ్‌బరేలీ నుంచి గాంధీ కుటుంబంలో ఎవరూ పోటీ చేయడం లేదని స్పష్టమైంది. ఈ పరిస్థితుల్లో రాయ్‌బరేలీ, అమేథీ నుంచి అదృష్టాన్ని పరీక్షించుకునే ఆ నేతలు ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. సమాజ్‌వాదీతో సీట్ల పంపకంలో కాంగ్రెస్ ఈ రెండు స్థానాలను తమ ఖాతాలోకే తీసుకుంది. ప్రియాంక గాంధీ రాయ్‌బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేయకపోతే గాంధీ కుటుంబానికి సన్నిహితంగా ఉండే నాయకురాలికి మాత్రమే టికెట్ ఇస్తారని తెలుస్తోంది. రాయ్‌బరేలీ నుంచి సోనియా గాంధీ ఎంపీగా ఉన్నప్పుడు ఆమె తరఫున నియోజకవర్గంలో ప్రతినిధిగా పనిచేసిన కిషోరి లాల్ శర్మకు టికెట్ ఇవ్వవచ్చని తెలుస్తోంది. కెఎల్ శర్మ ఎన్నికల సన్నాహాల్లో ఇప్పటికే బిజీగా ఉన్నారు. గత 20 సంవత్సరాలుగా రాయ్‌బరేలీలో సోనియా గాంధీ పనులన్నీ ఆయనే చూస్తున్నారు కాబట్టి ఓటర్లతోనూ సత్సంబంధాలున్నాయి. అమేథీలో కూడా గాంధీ కుటుంబానికి సన్నిహితంగా ఉండే నాయకుడికే టికెట్ దక్కనుంది. ఈ జాబితాలో చాలా మంది పేర్లు వినిపిస్తున్నాయి. చివరకు అవకాశం దక్కించుకునే ఆ వ్యక్తి కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని ఢీకొట్టగలరా అన్నది వేచిచూడాలి

## అధికారం పోయేముందు హత్యా రాజకీయాలు
### ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకోవాలి
### టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో రాజకీయ హింస, శాంతి భద్రతలపై ఎలక్షన్ కమిషన్ తక్షణమే దృష్టి పెట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. మరో 50 రోజుల్లో కుర్చీ దిగి ఇంటికి పోయే ముందు కూడా జగన్ హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. గిద్దలూరులో టీడీపీ కార్యకర్త మూలయ్య, నంద్యాలలో ఇమామ్ హుస్సేన్ హత్యలను అధినేత ఖండించారు. గిద్దలూరు లో టీడీపీ కార్యకర్త మూలయ్య, నంద్యాలలో ఇమామ్ హుస్సేన్ హత్యలపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల వేళ వైసీపీ మరింత రాజకీయ హింసకు దిగుతోందని అన్నారు. ఓటమి భయంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్తలపై (ఃఆఖ ంఇఃబితిలతిబబిబ) దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. 'ప్రజాగళం' సభకు వచ్చారన్న కారణంతో గిద్దలూరు నియోజకవర్గం, గడికోటకు చెందిన మూలయ్యను గొడ్డళ్లతో నరికి దారుణంగా చంపేశారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్ అనే 21 ఏళ్ల యువకుడిపై కత్తులతో దాడి చేసి బలి తీసుకున్నారని అన్నారు. మాచర్లలో టీడీపీ కార్యకర్త సురేష్ కారును తగలబెట్టారని తెలిపారు. ఈ మూడు ఘటనలపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ చీఫ్ డిమాండ్ చేశారు. వైసీపీ గూండాల హత్యా, ఫ్యాక్షన్ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి వైసీపీకి అత్యంత అనుకూలమైనవారే అని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్న ముగ్గురు ఎస్పీల అండ చూసుకునే వైసీపీ గూండాలు చెలరేగుతున్నారన్నారు. కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలపై తక్షణం దృష్టి సారించాలని కోరారు.

## ఉపరితల ద్రోణి ప్రభావం
### ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మేఘావృతం
### పలుచోట్ల అకాల వర్షాలకు అవకాశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఒకటి కేంద్రీకృమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ద్రోణిదక్షిణ తమిళనాడు నుంచి అంతర్గత కర్ణాటక మీదుగా పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాలలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం వరకు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ ఎల్లుండి కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులు, వడగళ్ళతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం ఉంది. 19న తెలంగాణలోని నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లోని ఏకాంత ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్లవాన పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంది. నగరంలో తేలికపాటి చినుకులు కురిసే అవకాశం ఉంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 23 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 33.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.3 డిగ్రీలుగా నమోదైంది. 71 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి సగటున 0.9 కిలో మీటర్ల ఎత్తులో ద్రోణి వ్యాపించి ఉందని తెలిపారు. ఈ ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగానే ఉంటుందని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. ఉత్తర కోస్తాంధ్రలో తేలికపాటి వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాయలసీమలో ఎక్కువగా వాతావరణం పొడిగా ఉంటుందని చెప్పారు.

# పైపులైన్ పనులను పరిశీలించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**చేర్యాల,మార్చి 19 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపల్ పట్టణ మీదుగా దుద్దెడ –జనగాం రహదారి రోడ్డు మరమ్మత్తు పనులలో భాగంగా,నేషనల్ జాతీయ హైవే వారు ప్రారంభించిన పనులలో డ్యామేజ్ అయినటువంటి నీటి పైప్ లైన్ లను పరిశీలించమని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆదేశాల మేరకు, మంగళవారం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అట్టి పైపులైన్లు మరియు చేర్యాల పట్టణానికి చెందిన మార్కెట్లోని వాటర్ ట్యాంక్ లోకి నీరు రాకపోవడంతో వెంటనే ఇట్టి లీకేజ్ పైప్ లైన్ లను, వారం రోజులలో పూర్తి చేయాలని మున్సిపల్ ఏఈ శ్రీకాంత్ ను ఆదేశించారు.

# కార్పొరేటర్ నిర్మించిన అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలి.. కసిరెడ్డి భాస్కరరెడ్డి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ సర్వే నెం. 44 ప్రభుత్వ భూమిలో స్థానిక బి.ఆర్.ఎస్. కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణానికి అభివృద్ధి కార్యక్రమం పేరుమీద భారీ ఎత్తున రోడ్డును నిర్మించడం, నిర్మాణం మరియు ఉల్లంఘనలపై చర్యలు తీసుకొని సంబంధిత అధికారులను శిక్షించాలని కోరుతూ జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, ఎమ్మార్వో లకు పిర్యాదు చేశారు. మియాపూర్ సర్వే నెం. 44 రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమి. ఇట్టి ఈ ప్రభుత్వ భూమిలో స్థానిక బి. ఆర్.ఎస్. కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ భారీ ఎత్తున ఉల్లంఘనలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు. తాను దొంగదారిలో అధికారులను తప్పుదోవ పట్టించి భారీ ఇంటి నిర్మాణం, తన కార్పోరేటర్ పదవిని దుర్వినియోగం చేసి తన ఇంటికి లక్షలాది రూపాయల ప్రజానిధులను వినియోగించి భారీ ఎత్తున రోడ్డు వేయించుకున్నాడు. అధికారులను మభ్య పెట్టి, తప్పుదారి పట్టించి, భయపెట్టి నిధులను వృధా చేసినాడు. తన వ్యక్తిగత ప్రయోజనం కోసం ప్రభుత్వ భూమిలో తాను కట్టిన అక్రమ నిర్మాణానికి రోడ్డు వేయించుకోవడం అధికార దుర్వినియోగమేనని పిర్యాదు లో పేర్కొన్నాడు. కార్పోరేటర్ తో పాటు ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన అధికారులను గుర్తించి, సమగ్ర విచారణ జరిపించి ఖర్చు చేసిన నిధులను వారి నుంచి రికవరీ చేయాలని 'జనం కోసం' డిమాండ్ చేస్తున్నది. కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను అనర్హుడిగా ప్రకటించే విధంగా పై అధికారులకు సిఫార్సు చేయాలని 'జనం కోసం' కోరుతున్నది. సర్వే నెం. 44 ప్రభుత్వ భూమి. కొంత మంది అడ్డదారిలో న్యాయ స్థానాలను తప్పుదారి పట్టించి, అధికారులను బెదిరించి, లొంగదీసుకొని కబ్జాలకు, అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. ఈ సర్వే నెం. లో న్యాయస్థానంలో కాని, ప్రభుత్వంలో కాని శాశ్వత నిర్ణయం జరిగే వరకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని 'జనం కోసం' కోరుతున్నదని తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణ లో ప్రజలకు బరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ ఏసిపి తిరుపతి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధి లోనీ సుందరయ్య నగర్,బాలాజీ నగర్,లలో ఫ్లాగ్ మార్చ్ చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం సామాన్య జనానికి భరోసా కల్పించే నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు మామునూరు ఏసీపి తిరుపతి తెలియజేసినారు.



ఎన్నికలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గాను చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎవరినైనా చట్టపరంగా శిక్షిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనుమాముల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పులి సతీష్,ఎస్సై రాజు,నర్సింహ,సిబ్బంది తో పాటు సిఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లంపేట్ శ్రీ లక్ష్మి శ్రీనివాస నిర్మాణ సంస్థ విల్లాల లో సౌకర్యాలు ఇవి..

**మెరుగైన మౌలిక వసతులు కల్పించే వరకు జి ఎల్ సి న్యాయ పోరాటం చేస్తాం.విల్లాల బాధితులు..**




**మేడ్చల్, అక్షిత బ్యూరో :**




దుండిగల్ పురపాలక పరిది మల్లంపేట్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస నిర్మాణ సంస్థలో కనీస సౌకర్యాలు కల్పించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని మల్లంపేట జి ఎల్ సి విల్లాల బాధితులు 5వ రోజు నిరాహారదీక్ష చేపట్టారు,ఈ సందర్భంగా. మాట్లాడుతూ విలాస వంతమైన సౌకర్యాలను ఆశించడంలేదన్నారు, వాటర్,విద్యుత్,తాగునీరు,డ్రైనేజి లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని బిల్డర్ కు విజ్ఞప్తి చేశారు,మాకు విలాస వంతమైన సౌకర్యాలు అవసరంలేదన్నారు,కనీస సౌకర్యాలు కల్పిస్తే బకాయిలు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు,కాలనీలో రౌడీలు ప్రవేసిస్తూ పార్కులు ధ్వంసం చేసి మహిళలను,పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు,బిల్డర్ పై న్యాయ స్తానంలో పోరాటంచేయడానికైనా వెనకాడమన్నారు,అంతకు ముందు స్థానిక కౌన్సిలర్ భర్త ఆంజనేయులు మాట్లాడుతూ కాలనీలో కొందరు వ్యక్తులు మహిళలపై దౌర్జన్యం చేస్తున్నారన్న సమాచారంతో ఆపడానికి వస్తే డబ్బు ఇవ్వనందునే ప్రజలను రెచ్చగొడుతున్నట్లు బిల్డర్ తమపై ఆరోపించడం సరికాదన్నారు,ఈ విషయమై బిల్డర్ విజయలక్ష్మి ని వివరణ కోరగా ఇప్పటి వరకు 60 విల్లాలకు మాత్రమే ఓసి ఇచ్చామన్నారు,పెండింగ్ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించామని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అందరికి అప్పగిస్తామన్నారు,పనులు చేస్తున్న కాంట్రాక్టర్లను అసోసియేషన్ పేరుతో అడ్డుకోవడం సరికాదన్నారు,రోడ్లు,డ్రైనేజి,మంజీర వాటర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు, రాజకీయ నాయకుల అండతో కాలనీ వాసులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు..

# కార్మికుల కు న్యాయం చేయడమే.




**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ సవిటర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో సిహెచ్ వెంకట్ రావు అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ మానేయడం జరిగింది... వెంకట్ రవ్ అనే కార్మికుడికి రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఏడు సంవత్సరాల గ్రాడ్యుయేట్ రూపాయలను ఇప్పించారు... కార్మికుడు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్,సుదర్శన్,జగన్,ప్రేమ్, పాల్గొన్నారు..

# మతోన్మాద బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి..

**కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే ప్రజల హక్కులను కాలరాస్తుంది...**

**ఒకే జాతి ఒకే జెండా ఉండాలన్నదే బిజెపి లక్ష్యం..**

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు చేసే ప్రయత్నాలను కార్మికులు కర్షకులు ఒకటై బిజెపికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బిజెపి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అధికారంలోకొస్తే హక్కుల సాధన కోసం కొట్లాడి సాధించుకున్న హక్కులను కాల రాసేందుకు కుట్ర పన్నుతున్నా బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మండిపడ్డారు. బిజెపికి దేశంలో ఒకే జెండా ఒకే మతం ఉండాలనే దురుద్దేశంతో ఉన్నాదని పేర్కొన్నారు . భూమికోసం భుక్తి కోసం వెట్టి సాకిరి విముక్తి కోసం తుపాకిని పట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఇటీవల మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో ప్రాథమిక సభ్యత్వం నుండి తగ్గించడం జరిగిందని పార్టీ మండల కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం , మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల మృత్యాలు , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి , యాట యాదయ్య , సాగర్ల మల్లేష్ , కొంక రాజయ్య , రాములు తదితరులు ఉన్నారు.





# ఎమ్మెల్యే మందుల సామేలు విమర్శిస్తే... ఖబడ్దార్

**దళితుల గురించి మాట్లాడే హక్కు మీకు లేదు**

**నియోజకవర్గం ప్రెస్ మీడియా ఇంచార్జి కందుకూరు లక్ష్మయ్య**

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి...**



మున్సిపాలిటీ చైర్మన్ గా పోతరాజు రజిని నాలుగు సంవత్సరాల పాటు పదవిలో ఉండి ఒక్క రోజు దళితులను పట్టించుకోలేదని ప్రెస్ మీడియా. తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య అన్నారు. దళిత బంధు పైన విచారణ జరిపించాలని అంటున్న చైర్మన్ రజిని విచారణ జరిపితే ఎవరు దొంగలో బయటపడతారని దానికి మేము కూడా విచారణ కోరుతామని అది తప్పకుండా జరిపించాల్సిందేనని మేము డిమాండ్ చేస్తున్నాము. దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసింది చైర్మన్ రజిని కాదా అని ప్రశ్నించారు. ఈ విషయం తిరుమలగిరి మున్సిపాలిటీలోని ప్రజలందరికీ తెలుసునన్నారు. సూర్యాపేట రోడ్డులో ఇండ్ల నిర్మాణాలకు అక్రమంగా అనుమతులు ఇస్తున్నారని గగ్గోలు పెట్టిన చైర్మన్ రజిని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ వద్దకు వెళ్ళి ఆయనతో చేతులు కలిపి%శీ%ది ఎందుకు అంటే తాను దళిత బందులో చేసిన మోసాలను మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బయటపెట్టి రజిని, దళిత బంధులో చేసిన మోసాలను అవినీతిపరురాలిగా ముద్ర వేస్తారని భయంతోనే ఆయన చెంత చేరాలని అన్నారు. గాదరి కిషోర్ కుమార్ ను విమర్శించి మళ్లీ ఆయన చెంతకు చేరి%శీ%ది. స్థాయి మరిచి ఎమ్మెల్యే మందుల సామేలు ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. దొంగతనం చేసిన దొంగే... దొంగ అన్నట్లు ఉందన్నారు. రజిని మళ్లీ కౌన్సిలర్ గా గెలువలేని స్థాయి అన్నారు. ఎమ్మెల్యే మందుల సామేలు ప్రజల మనిషి ఆయనను విమర్శించడం తగదని హెచ్చరించారు...

# ఘనంగా లక్ష్మినర్సింహస్వామి కళ్యాణం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మినర్సింహస్వామి ఆలయంలో ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా మూడు రోజులుగా నిర్వహిస్తున్న పూజా క్రతువుల్లో భాగంగా మంగళవారం లక్ష్మినర్సింహస్వామి కల్యాణాన్ని వేద పండితులు పరశారం సుధర్శనచారి, భరత్ కిరాణాచార్యులు, వెంకటచార్యులుఅంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# ఆహారపు అలవాట్లపై అవగాహన సదస్సు





**కోదాడ అక్షిత ప్రతినిధి**

స్థానిక మాస్టర్ మైండ్స్ పాఠశాలలో 'ఫుడ్ ఫెస్టివల్ ' కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పొట్టా కిరణ్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న జీవన విధానం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి విద్యార్థికి ఆహారపు అలవాట్లపై అవగాహన ఉండాలి అని తల్లిదండ్రులకు సూచించాడు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. వాటిలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు శ్రీమన్నారాయణ కాలన్ని వాసులు పాల్గొని వంటకాలను తిలకించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎంఏ జబ్బార్ కి ఘనసన్మానం



కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన ఎంఏ జబ్బర్ బాయ్ ని ముస్లిం సోదరులు ఈరోజు మంగళవారం వారి నివాసంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ బషీర్ మాట్లాడుతూ ముస్లిం పేద కుటుంబాలకు ఎప్పుడు అండదండలుగా ఉంటూ వారికి ఏ ఆపద ఉన్న ఆదుకునేలా చూడాలని అన్నారు వారికి కోదాడ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షాబుద్దీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఎజాజ్ కోదాడ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.కె బాజాన్ షేక్ బాగ్దాద్ అలీ నజీర్ సుజావుద్దీన్ కాసిం షమ్మీ తదితం పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కేంద్రంలో పేకాట రాయుళ్ల అరెస్టు.... జనగామ ఏసీపీ దామోదర్ రెడ్డి....



జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా కేంద్రంలోని ఏసీబీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఏసీపీ దామోదర్ రెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ,జనగామ జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ నగర్ కాలనీలో పృకట ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు. వారి దగ్గరనుండి ఎనిమిది సెల్ ఫోన్లు, మూడు వేల ఐదు వందల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపించారు.

# రిజర్వాయర్లలో సరిపడా నీటినిల్వలు

### తాగునీటికి ఢోకా లేకుండా చర్యలు

### అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలి

### అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

### పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణకు సూచనలు

హైదరాబాద్, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో సరిపడా నీరు ఉన్నందున ప్రస్తుత వేసవి కాలంలో తాగునీటి అవసరాలకు ఏవిధమైన ఇబ్బం దులు లేవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితులపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయతీ రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, జీ.హెచ్.ఎం.సి కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి. కృపాకర్ రెడ్డి తదితర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేపట్టి తాగునీటి సరఫరాను నిర్విరామంగా కొనసాగించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ లోనూ సరిపడా నీటిని అందిస్తున్నామని, ఎవరైనా అదనపు వాటర్ ట్యాంకులు కోరితే వాటిని కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు.

# తనిఖీల్లో రూ.84 వేల ..నగదు పట్టివేత

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలోని టూ టౌన్ పరిధిలో చేపట్టిన వాహన తనిఖీల్లో 84,290 రూపాయలునగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పి. నాగార్జున తెలిపారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వాహన తనిఖీలు చేపడుతుండగా గంగుల రాంబాబు అనే వ్యక్తి తన వాహనంలో నగదు తీసుకు వెళుతుండగా పట్టుకున్నామని, సరైన పత్రాలు చూపించకపోవడంతో నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్ ఐ కృష్ణయ్య,సిబ్బంది ఉన్నారు.



# ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కు వినియోగించుకోవాలి

కోదాడ అక్షిత ప్రతినిధి

భారతదేశ అభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికలు కీలకమని సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం కోదాడ లోని త్రివేణి డిగ్రీ కాలేజ్ లో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు కీలకమని అన్నారు. దేశ భవిష్యత్తు ను నిర్దేశించే ఎన్నికలలో ఓటు హక్కు వున్న ప్రతి పౌరుడు ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ధనిక, పేద, ఆడ, మగా అన్న బేధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన అందరికీ ఓటు హక్కు కల్పించారని తెలియజేశారు. ఓటును అమ్ముకోకుండా నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. నా ఒక్క ఓటు తో ఏమవుతుంది అన్న











అభిప్రాయం వున్న వాళ్ళు తమ మనసు నుంచి దానిని తొలగించుకోవాలని సూచించారు. నువ్వు వేసే ప్రతి ఓటు దేశ భవిష్యత్తు ను నిర్దేశిస్తుందనీ చెప్పారు. ఈ సారి జరిగే ఎన్నికలలో యువత కీలకంగా వ్యవహరించాలన్నారు. మీరు ఓటు వేయడంతో పాటు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసర ప్రాంత వాసులు పోటీ చేసే అభ్యర్థుల్లో నచ్చిన అభ్యర్థికి ఓటు వేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ఒకవేళ అభ్యర్థులు ఎవరు నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేయాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ఓటును ఓటు హక్కును వినియోగించకుండా ఉండ వద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో నాయకులు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు కుటిల యత్నాలు చేస్తారని ఆ ఉచ్చులో పడవద్దని సూచించారు. డబ్బులు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేస్తూ ప్రలోభ పెట్టే వారిని సీ- విజిల్ యాప్ లో పిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సీ- విజిల్ యాప్ పనితీరు, దానిని డౌన్లోడ్ చేసుకుని వినియోగించే విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఉషారాణి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. సూర్యాపేట జిల్లా కోదాడ లోని త్రివేణి డిగ్రీ కాలేజీలో ఆమె కేకు కట్ చేశారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అడ్వకేట్ కన్నెబోయిన ఉషారాణి, వాగ్దేవి విద్య సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, నల్లగొండ కోఆర్డినేటర్ సిరికొండ శ్రీనివాస్ ,కోదాడ టౌన్ ఎస్సై రంజిత్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ మండవ హుస్సేన్ గౌడ్, జనవిజ్ఞాన వేదిక చందా శ్రీనివాస్ ,రామ రమేష్ , మేకల శ్రీహరి ,కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్



రాయపర్తి అక్షిత ప్రతినిధి

రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ మహ్మద్ ఉస్మాన్, మాల్యాల నరసింహులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరామని ఉస్మాన్ ఈ సందర్భంగా అన్నారుఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహ్మద్ మహమూద్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహ్మద్ అఫ్రోజ్ ఖాన్, %ూ% సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ శ్రీను, మండల నాయకులు ముద్రబోయిన వెంకన్న, కోతి వీరన్న, మచ్చ నీలయ్య, చినపాక ఎల్లయ్య, ఉల్లెంగుల నర్సయ్య, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కుమారస్వామి, మహిళ అధ్యక్షురాలు మునిత, మహ్మద్ అశ్రఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ట

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని గుబ్బడి తండాలో నూతనంగా నిర్మించిన దుర్గ మాత ఆలయంలో పూజారులు భక్తుల కోలాహలం నడుమ అత్యంత వైభవోపేతంగా దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, కృష్ణమాచార్యులు సరికొండ కృష్ణారెడ్డి , ముధ్రభోయిన వెంకటేశ్వర్లు, ఉల్లే%శీ%గుల నరసయ్య, ఇల్లదుల భగవాన్, నరసింహా రెడ్డి, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, కు%శీ%ట రమేష్ , మహమ్మద్, మచ్చ నీలయ్య, గారె బిక్షపతి, కోతి వీరన్న, మాజీ ఎంపీటీసీ గోవింద్, గుగూలోతు విజయ్ నాయక్, యాకుబ్,యాదగిరి,రామ, నరే%శీ%దర్, సొమ్ము, రాజు, తదితరులు, పాల్గొన్నారు.

# హిందూశక్తిని నాశనం చేసే కుట్ర

### ఇండియా కూటమి తీరుపై మండిపడ్డ మోడీ

### సేలం బిజెపి సభలో కూటమి నేతలపై ఆగ్రహం

సేలం, అక్షిత ప్రతినిధి:

శక్తికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్ష ఇండియా కూటమి మొత్తానికి ఆపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడులోని సేలంలో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ కాంగ్రెస్‌తోపాటు దాని మిత్రపక్షమైన తమిళనాడులోని అధికార డిఎంకె హిందువులకు చెందిన శక్తిని నాశనం చేయాలని చూస్తున్నాయని, అయితే చివరకు ఆ పార్టీలే నాశనమవుతాయని మండిపడ్డారు. కాంగ్రెస్, డిఎంకె నాణానికి రెండు ముఖాలుగా ఆయన అభివర్ణించారు. ఆ రెండు పార్టీలదీ అవినీతి, వారసత్వ రాజకీయాల చరితని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆదివారం ముంబైలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శక్తిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలకు ప్రధాని దీటుగా స్పందిస్తూ తన దృష్టిలో ప్రతి తల్లి, కుమార్తె శక్తి రాపాలని, వారి భద్రత కోసం ప్రాణత్యాగానికైనా తాను సిద్ధని ప్రకటించారు. కాగా ఆదివారం తాను శక్తిపై చేసిన వ్యాఖ్యలపై రాహుల్ సోమవారం వివరణ ఇచ్చారు. తాను మతపరమైన శక్తి గురించి మట్లాడలేదని, అధర్మం, అవినీతి, అస్యతాలకు చెందిన శక్తి గురించి మట్లాడానని ఆయన తెలిపారు. కాగా..సేలం సభలో మోడీ ప్రసంగిస్తూ ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఇతర పతాల గురించి ఎన్నడూ తప్పుగా మాట్లాడరని, కాని హిందూ మతాన్ని దూషించడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం మొదలైందని, ఇండియా కూటమి ముంబైలో నిర్వహించిన తన మొదటి సభలోనే తన దురుద్దేశాలను బయటపెట్టుకుందని మోడీ విమర్శించారు. మనం శక్తి అని పిలుపుచుకున్న విశ్వాసాన్ని నాశనం చేస్తామని ఇండియా కూటమి ప్రకటించిందని, హిందూత్వంలో శక్తి అంటే ఏమిటో తమిళనాడులోని ప్రతి ఒక్కరికి తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడులో శక్తి అంటే కంచి కామాక్షి అమ్మవారు, మదుర మీనాక్షి అమ్మవార్లతోపాటు శక్తి పీఠం, సమయపురం మారియమ్మన్ వంటి స్త్రీ రూపంలో ఉన్న దేవతామూర్తులని అర్థమని ప్రధాని చెప్పారు. అంతేగాక హిందూ మతంలో శక్తి అంటే మాతృ శక్తి, నారీ శక్తి అని కూడా అర్థమని ఆయన వివరించారు. జాతపీయ కవి సుబ్రమణ్య భారతిని గుర్తు చేస్తూ భారత మాతను శక్తి స్వరూపిణిగా ఆయన పూజించారని, దేశ నారీ శక్తిని కూడా ఆరాధించారని ప్రధాని తెలిపారు. తాను కూడా శక్తి ఉపసాకుడినని మోడీ చెప్పారు. ఇ శక్తిని నాశనం చేస్తామని కాంగ్రెస్, డిఎంకెకు చెందిన కూటమి అంటోందని ఆయన ఆరోపించారు. అంతేగాక ఇండియా కూటమి నాయకులు కావాలనే పదేపదే హిందూ మతాన్ని అవమానిస్తుంటారని, బాగా ఆలోచించే వారు ఆ పని చేస్తుంటారని ప్రధాని దుయ్యబట్టారు. ఇతర మతాలు వేటినీ వారు దూషించరని, కాని హిందూ మతాన్ని తిట్టడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆయన చెప్పారు. అందుకే తమిళనాడు సంస్కృతితో ముడిపడిన సెంగోల్‌ను పార్లమెంట్‌లో ప్రతిష్టించడాన్ని వారు వ్యతిరేకించారని, ఆయన ఆరోపించారు. శక్తిని అంతం చేయాలనుకున్న వారు తామే నాశనమైపోయారని మన పురాణాలు చెబుతున్నాయని, తమిళనాడు ప్రజలు కూడా ఏప్రిల్ 19న శక్తి వ్యతిరేకులను అంతం చేయాలని పరోక్షంగారాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల తేదీని ప్రస్తావిస్తూ ప్రధాని పిలుపునిచవ్చారు. మాజీ ముఖ్యమంత్రి జె జయలిత బతికున్న రోజుల్లో ఆమె పట్ల డిఎంకె ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. డిఎంకె నిజస్వరూపం ఇదేనని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా డిఎంకె వ్యతిరేకించిందని ఆయన అన్నారు. ఈ కారణంగానే తమిళనాడులో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయని ప్రధాని చెప్పారు. మహిళా వ్యతిరేకి అయిన డిఎంకెను ఎన్నికల్లో ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం నుంచి దూరం కాగానే దేశంలో 5జి స్థాయి కమ్యూనికేషన్ వచ్చిందని ఆయన చెప్పారు. అయితే డిఎంకె దృష్టిలో 5జి నిర్వచనం తమిళనాడులో ఒకే కుటుంబానికి చెందిన ఐదవ తరం పాలించడమేనని మోడీ విమర్శించారు. 2జి కుంభకోణానికి పాల్పడి డిఎంకె దేశానికి, తమిళనాడుకు అపఖ్యాతి తీసుకువచ్చిందని ఆయన అన్నారు. మోడీ తన ప్రసంగంలో 10 సంవత్సరాల క్రితం సేలం జిల్లాలో హత్యకు గురైన బిజెపి కార్యకర్త ఆడివి వి రమేష్‌ను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. 2013లో హత్యకు గురైన పార్టీ కార్యకర్త రమేష్‌ను తలచుకుని భావోద్వేగంతో ఆయన గొంతు మూగబోయింది. కొద్ది సేపటికి తేరుకున్న ఆయన పార్టీకి రమేష్ అందచేసిన సేవలను గుర్తు చేశారు. ఆడిటర్ రమేష్‌ను తాను మరవలేనని, దురదృష్టవశాత్తు రమేష్ మన మధ్యలో లేరని ఆయన చెప్పారు. పార్టీ కోసం రాత్రిపగలు కష్టపడ్డ రమేష్ మంచి వక్తని ఆయన తెలిపారు. హత్యకు గురైన రమేష్‌కు నివాళు లర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. మోడీ తన ప్రసంగంలో తమిళ భాషను కూడా కీర్తించారు. కాగా..సభ ప్రారంభానికి ముందు ఓపెన్ రూఫ్ టాపు వాహనంలో సభా వేదిక వద్దకు వచ్చిన ప్రధానికి 11 శక్త అమ్మవార్లు ప్రత్యేక స్వాగతం పలికారు. ఎన్‌డిఎ కూటమి భాగస్వామ్య పక్షంలోని బహిష్కృత ఎఐఎడిఎంకె నాయకుడు ఓ పన్నీర్‌సెల్వన్, పిఎంకె వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్, ఎఎంఎంకె నాయకుడు టిటివి దినకరన్ తదితరులు ప్రధానికి స్వాగతం పలికారు.



## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

తమతో చదువుకున్న వ్యక్తి అకాల మరణంతో చలించిపోయి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు అతని బాల్యమిత్రులు. రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన నారోజు ఉపెంద్రా చారి బంగారు ఆభరణాల తయారీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే వృత్తిలో భాగంగా వరంగల్ కు వెళ్తుండగా మార్గ మధ్యలో బస్సులో హార్ట్ స్ట్రోక్ రావడంతో అక్కడిక్కడే మృతి చెందగా కుటుంబ సభ్యులకు ఉపేంద్ర చారితో చదువుకున్న 1991- 92 సంవత్సరానికి చెందిన పదవతరగతి బాల్య మిత్రులందరు కలిసి ఇరవై ఐదు వేల రుపాయల ఆర్థిక సాయం అందించేశారు. దింతో పాటుగా పేదరికం తో ఉన్న ఈ కుటుంబానికి ధాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపేంద్ర చారి బాల్యమిత్రులు బైరి యాకయ్య, లెక్కల మహేందర్ రెడ్డి , రవీందర్ రెడ్డి, కంది కుమార్ ,తుమ్మ రాంరెడ్డి, శ్రీధర్, కుమార్, ఈరెడ్డి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్ ఈ వ్ టీచింగ్ సోషల్ మీడియాపై పిల్లలకు అవగాహన

### - మహిళలపై వేధింపులకు అడ్డుకట్ట

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఆడపిల్లలను వేధించిన అసభ్యకరంగా ప్రవర్తించిన ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో మార్పిడి చేసిన తీవ్రమైన నేరంగా పరిగణించి కఠినంగా శిక్షలు విధించబడతాయని నాంపల్లి పోలీసులు అన్నారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో షీ-టీమ్ ఈ-వ్ టీచింగ్ సోషల్ మీడియాపై పిల్లలకు పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ షీ- టీమ్ సోషల్ మీడియా మహిళలపై వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకే ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని పిల్లలకు వివరించారు. పిల్లలకు ఎలాంటి ఆపద సమయంలోనైనా 100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. ఆపద సమయంలో ఎక్కడున్నా మీ లొకేషన్ బట్టి మిమ్మల్ని సేవ్ చేస్తామని అన్నారు. ఎవరైనా ఆడపిల్లల పట్ల పోకిరి చేష్టలు ఎవరైనా చేస్తే ఉపేక్షించకుండా తక్షణమే కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి కటకటాలకు పంపే ప్రణాళికలు తయారు. చేయడం జరిగిందని తెలిపారు.

# లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు

















### ప్రతిష్ట మహోత్సవ వేడుకలకు మున్సిపల్ పాలకవర్గం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది .. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలో వైభవంగా జరిగే కోదండ రామస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా జరిగే విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు కోదాడ మున్సిపల్ పాలకవర్గం పూర్తి సహాయ సహకారాలు ఇస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. మంగళవారం కోదాడ నాగు బండి రామ్మూర్తి నగర్ లో యాగశాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. లోక కళ్యాణం కోసం జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో పట్టణంలోని అన్ని ఆలయాలకు పునర్ వైభవం తెస్తామన్నారు. బుధవారం జరిగే మహా అన్నదాన కార్యక్రమానికి తమ సిబ్బంది సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా మాట్లాడుతూ నేడు జరగబోయే ప్రతిష్ట విగ్రహాల కార్యక్రమానికి పట్టణ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.






Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి....



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం, 20 మార్చి 2024 పేజీలు : 8


# ప్రతి మహిళ ఓటును వినియోగించుకోవాలి

## కలెక్టర్ హరి చందన



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు.మంగళవారం ఆమె టిటిడిసిలోని జిల్లా సమాఖ్య భవనంలో పార్లమెంటు ఎన్నికల స్వీప్ కార్యక్రమాలలో భాగంగా “క్రమబద్ధమైన ఓటరు విద్య” పై మహిళా సంఘాలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ...మిగతా 2లో

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు



వార్త 8లో

## బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా రత్నపురం శ్రీశైలం

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా రత్నాపురం శ్రీశైలంను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ పార్టీ ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తానని పెద్దవాళ్లతో నా తోటి కార్యకర్తలతో కలిసికట్టుగా నడుచుకుంటానని తెలిపారు.



## నైజాం సర్కార్ పై సింహ సప్నంలా పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యం



వార్త 8లో

## మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శం



పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా కార్యదర్శి

వార్త 2లో

# ఎన్నికలు సమర్థవంతంగా చేపట్టాలి

## ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలోని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ఎన్నికలు జరగనుండగా ఇందుకు నియమింపబడ్డ 21 మంది నోడల్ ఆఫీసర్లు సమర్థవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు కోరారు. మంగళవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో జరిగిన నోడల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి పంపిణి, స్వీకరణ కేంద్ర నిర్వహణ ఒక నోడల్ ఆఫిసర్, ఈవిఎమ్ లు మరొకరు, స్ట్రాంగ్ రూం, ఎన్నికల శిక్షణ ఒకరు, వసతి సౌకర్యాలు, మాన్ పవర్, హెల్ప్ లైన్, వైద్యసహాయం, ఇలా 21 మందికి బాధ్యతలు అప్పగించామని...మిగతా 2లో

## విద్యార్థుల అవగాహన కోసం ఫుడ్ ఫెస్టివల్ అవసరం...



వార్త 8లో

# మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శం

## పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా కార్యదర్శి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**





తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని వారి ఆశయాలు కొనసాగిస్తామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. జీకే అన్నారం గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నల్గొండ ఆధ్వర్యంలో సంకల్ప హాస్పిటల్ , ప్రభుత్వ పిహెచ్ సీ రాములబండ వారి సహకారంతోలి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఆనాడు దున్నేవాడికే భూమి కావాలని పెట్టి చాకిరి విముక్తి కావాలని మహిళలపై జరుగుతున్న ఆకృత్యాల వ్యతిరేకంగా నిలబడి తుపాకీ బట్టి పోరాడిన మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని అన్నారు. భూమి భుక్తి విముక్తి పోరాటాలు ద్వారానే నిజాం నిరంకుశ జాగీర్ దేశముకుల పాలన అంతమైందని అన్నారు. మల్లు స్వరాజ్యం తన పదకొండవ ఏట నుండి ప్రజా ఉద్యమాలలో పాల్గొని తుంగతుర్తి కి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై తన జీవితాంతం ప్రజల కోసం పోరాడిందని అన్నారు. నేటి పాలకులు మద్యం మత్తు పదార్థాలు నియంత్రించడంలో ఘోరంగా విఫలం చెందుతున్నాయని అన్నారు. ప్రజలు విద్యా వైద్యం ఉపాధి కొరకు పోరాడాలని పిలుపుని చ్చారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని గ్రామాలలో వృద్ధులు పిల్లలు సరియైన పోషక ఆహారము లేక సరియైన వైద్యం చేయించుకోలేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా అత్యధిక మంది ప్రజలు తమ ఆరోగ్యాలను పరీక్షించుకొని ఉచితంగా మందులు పొందారని అన్నారు. రాములబండ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రభుత్వం వారిచే డాక్టర్ తిరుమల్ డాక్టర్ భాస్కర్ పద్మ సూపర్వైజర్ మరియు నల్లగొండ పట్టణం ప్రకాశం బజార్ లో గల సంకల్ప ఆసుపత్రి బృందం డాక్టర్ కరీముల్లా జనరల్ ఫిజీషియన్ గారు డాక్టర్ లీనా మాధురి గైనకాలజిస్ట్ గారు డాక్టర్ ప్రజ్వల చిన్న పిల్లల డాక్టర్లు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున కమిటీ సభ్యురాలు కొండ అనురాధ గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న మండల కమిటీ సభ్యులు బోల్లు రవీందర్ కుమార్ సంకల్ప ఆసుపత్రి సహాయకులు రాము శ్రీకాంత్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి..

## కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే ప్రజల హక్కులను కాలరాస్తుంది...

## ఒకే జాతి ఒకే జెండా ఉండాలన్నదే బిజెపి లక్ష్యం..

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**





మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు చేసే ప్రయత్నాలను కార్మికులు కర్షకులు ఒకటై బిజెపికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బిజెపి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అధికారంలోకొస్తే హక్కుల సాధన కోసం కొట్లాడి సాధించుకున్న హక్కులను కాల రాసేందుకు కుట్ర పన్నుతున్నా బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మండిపడ్డారు. బిజెపికి దేశంలో ఒకే జెండా ఒకే మతం ఉండాలనే దురుద్దేశంతో ఉన్నాదని పేర్కొన్నారు . భూమికోసం భుక్తి కోసం వెట్టి సాకిరి విముక్తి కోసం తుపాకిని పట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడిన వీర వనిత సాకలి ఐలమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు . ఇటీవల మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో ప్రాథమిక సభ్యత్వం నుండి తగ్గించడం జరిగిందని పార్టీ మండల కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం , మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల మృత్యాలు , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి , యాట యాదయ్య , సాగర్ల మల్లేష్ , కొంక రాజయ్య , రాములు తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు సమర్థవంతంగా చేపట్టాలి



(మొదటి పేజీ తరువాయి)

అప్పగించిన బాధ్యతలను అంకితభావం, శ్రద్ధగా, పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. అనంతరం ఆర్డీఓ విలేఖరులతో మాట్లాడుతూ మండల పరిధిలో ఎంపిడిఓ, మునిసిపల్ పరిధిలో మునిసిపల్ కమీషనర్ ఎంసిసి టీంలను నిర్వహిస్తారని, మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ ను పర్యవేక్షిస్తున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఒక ఎఫ్ఎస్టీ, ఇంకో విఎస్టీలు పని చేస్తున్నాయని, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగానే మరో రెండు టీంలు పని ప్రారంభిస్తాయని ఆయన అన్నారు. దశల వారీగా సెక్టోరియల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించ నున్నట్టు తెలిపారు. బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రదర్శనలు అనుమతి లేకుండా నిర్వహించరాదనీ ఆయన అన్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటివరకు 263 పోలింగ్ కేంద్రాలుండగా దామరాచర్లలో ఒక కేంద్రాన్ని పెంచడం జరిగిందని. బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రదర్శనలు అనుమతి లేకుండా నిర్వహించరాదనీ ఆయన అన్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,30,334 మంది ఓటర్లుండగా వారి కోసం ఇప్పటివరకు 263 పోలింగ్ కేంద్రాలుండగా దామరాచర్లలో ఒక కేంద్రాన్ని పెంచడం జరిగిందని, దీంతో 264 కేంద్రాలాయ్యాయని ఆయన అన్నారు. సమావేశంలో తహసీల్దార్లు ఎన్. హరిబాబు, శ్రీనివాస్ శర్మ, డిఎఓ లక్ష్మి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఎస్ఎ జానిషరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఓటును వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యఅతిథిగా హాజం ˇయ్యారు. మే నెలలోదేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంటు ఎన్నికలు దృష్ట్యా, ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సరైన నాయకున్ని ఎన్నుకోనే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. సరైన నాయకుడిని ఎన్నుకుంటే మన భవిష్యత్తుతో పాటు, పిల్లల భవిష్యత్తు బాగుంటు ందన్నారు. సమాజానికి ఉపయోగపడే పాలసీలను తీసుకురాగలిగే వారు సమాజానికి కావాలని, అలాంటి వారికి ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. నల్గొండ జిల్లాలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారని ,ఈ ప్రభావం ఎన్నికలలో సైతం కనిపించాలని, అందువల్ల మహిళలందరు తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళల్లో ఓటరు అవగాహనపై చైతన్యం తీసుకువచ్చేందుకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. గ్రామాలలో ఎవరైనా ఓటర్లను ప్రలోభవపెట్టినట్లు తెలిస్తే తక్షణమే సి -విజిల్ లేదా 1950 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఎన్నికలలో ప్రతి ఓటు ముఖ్యమైనదని, అందువల్ల ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి తదితరులు మాట్లాడారు. అడిషనల్ డిఆర్ డిఓ శారద తదితరులు ఈ కార్యక్రమానికి హాజర య్యారు.



# ఎన్నికల నిర్వహణలో ఏ దశలోనూ లోపాలు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలి

ఖమ్మం/అక్షిత బ్యూరో :



ఎన్నికల నిర్వహణలో ఏ దశలోనూ లోపాలు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి ఏఆర్ఓ డిఎస్పీ ఏసీపీ నోడల్ అధికారులతో లోకసభ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు చాలా కీలకమైనవని ఎక్కడా ఏ చిన్న తప్పిదానికి తావివ్వకుండా వంద శాతం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శనివారం ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరక ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26న స్క్రూటిని, ఏప్రిల్ 29 వరకు అభ్యర్థుల ఉపసంహరణ ఉండగా మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని ఆయన అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఎస్ఎస్టి బృందాలను పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల నిర్వహణ చేయాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయించిన బృందాలు ఏ ఏ ప్రదేశాల్లో ఏర్పాటు చేసింది అడిగి తెలుసుకున్నారు. ఏఆర్ఓ లు నిఘా బృందాల పర్యవేక్షణ చేయాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లోపల సిసి కెమెరా ల ఏర్పాటు వందశాతం చేయాలని, పోలీసుల నివేదిక మేరకు పోలింగ్ కేంద్రాల వెలుపల సిసి కెమెరాల ఏర్పాటుచేయాలన్నారు. ఏఆర్ఓలు పోలీస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి మౌళిక సదుపాయాల పరంగా భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి కార్యాచరణ చేయాలన్నారు. సువిధ సింగిల్ విండో ద్వారా అనుమతులు జారిచేయాలని నిర్ణీత కాలవ్యవధిలోగా అనుమతులు జారీ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రవాణా కార్యాచరణ పకడ్బందీగా చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఆయా సెగ్మెంట్ల పరిధిలోను, రిషిప్షన్ కేంద్రం ఒకచోట కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, రిషిప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఎన్నికల పరిశీలకుల సందర్శన లోగా కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సి విజిల్ పై విస్తృత చేయాలన్నారు. యువతతో సమావేశాలు నిర్వహించి, సి-విజిల్ పై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఒక సెక్టార్ లో గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాలుండే విధంగా మరో 10 అదనపు సెక్టార్లు ఏర్పాటుచేశామన్నారు. ఒక పోలింగ్ కేంద్రం ఒకటి కంటే ఎక్కువ సెక్టార్లలో ఉండకుండా చూడాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ నిమిత్తం ఫారం -12డి లను ఇంటింటికి అందజేయాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ స్వేచ్ఛ న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ నగదు లిక్కర్ ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు, 24 గంటల నిఘా ఉంచినట్లు తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రజలతో మర్యాదగా మెదగాలన్నారు. అనుమానిత రవాణా పట్ల చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రచార సామాగ్రిపై ప్రచురణకర్త పేరు వివరాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు. సీజర్ కు 102 కూడా ఉపయోగించాలన్నారు. సీజర్ సమయంలో అన్ని నియమ నిబంధనలను పాటించాలన్నారు. క్రిటికల్ వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు మార్గదర్శకాల మేరకు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్ డి. మధుసూదన్ నాయక్ ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్ యువరాజ్ శిక్షణా ఐపిఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద రావు, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు గణేష్, శ్రీనివాస్, మధు, డిసిఓ మురళీధర్ రావు, ఐటి అధికారి సాయి కుమార్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కే. శ్రీరామ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు సీఐ సైదులు



అక్షితన్యూస్ ఘట్కేసర్ మంగళవారం 19

పోలీసులు వాహనాల తనిఖీలో భాగంగా మంగళవారం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మూడు లక్షల రూపాయలు పట్టు పడ్డాయి ఈ సంధర్బంగా సి ఐ సైదులు మాట్లాడుతూ దేశంలో పార్లమెంట్ ఎలక్షన్స్ ఉన్న నేపథ్యంలో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మూడు లక్షల రూపాయలు దొరికాయి అని వాహనదారుడు సమాధానం చెప్పకపోవడంతో అట్టి మూడు లక్షల రూపాయలను జిల్లా గ్రివేయేన్స్ కమిటీకి పంపడం జరిగిందన్నారు ఈ వాహనాలు తనిఖీ ఎన్నికలు అయిపోయే వరకు ఉంటుంది అని ప్రజలు శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల కోడ్ ఉల్లంఘించరాదని 50 వేల కంటే ఎక్కువ డబ్బులు దొరికినచో ఏలాంటి పత్రాలు లేకున్నా డబ్బు సీజ్ చేయడం జరుగుతుందని దయచేసి వాహన దారులు పోలీసులకు సహకరించాలని అయినా అన్నారు...

# అంగన్వాడీలకు బరువులు తూచే పరికరాలు..సీడిపిఓ ఆర్.మమత



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

బరువులు చూసే 4రకాల పరికరాలను స్థానిక సీడిపిఓ ఆర్.మమత అంగన్వాడీ కేంద్రాలకు మంగళవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా పోషణ పక్షం కార్యక్రమం సందర్భంగా ఆమె ఐసీడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని , అర్బన్ అంగన్వాడీ టీచర్లకు పోషకాహారంపైన అవగాహన కల్పిస్తూ, చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి, సమతుల ఆహారం తీసుకోవడం వలన కలుగు ఆరోగ్య ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా కార్యక్రమం అనంతరం మిర్యాలగూడ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్లకు 4 రకాల (మదర్ అండ్ చైల్డ్ వెయింగ్ స్కేల్స్, ఇన్ఫాంటోమీటర్, సాల్టర్ స్కేల్స్, స్టేడియో మీటర్ ) బరువులు తీసే పరికరాలను పంపిణి చేశారు. ప్రతి ఒక్క టీచర్, పిల్లల బరువు తీయడంలో నాణ్యత పాటించాలని, ఖచ్చితమైన బరువులను చూసి పిల్లల్లో పోషణ లోపాలు ఉంటే గుర్తించి, వారికి తగిన పౌష్టికాహారం అందించాలని వివరించారు.



# ఎన్నికల్లో సీజ్ చేసిన వాటిని ఎలక్షన్ సీజర్ మేనేజిమెంట్ సిస్టమ్ పోర్టల్లో నమోదు చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే నోడల్

యాదాద్రి భువనగిరి జిల్లా అక్షిత ప్రతినిధి



యాదాద్రి భువనగిరి కలెక్టర్ ఆఫీస్ లో మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో ఎలక్షన్ సీజర్ మేనేజిమెంట్ సిస్టమ్ (ఈఎస్ఎం ఎస్) యాప్, వెబ్ పోర్టల్ వినియోగంపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల పారదర్శకత నిర్వహణలో భాగంగా ఎన్నికల నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీముల నిఘా, పర్యవేక్షణలో పట్టుకున్న డబ్బు, మద్యం, బంగారం, డ్రగ్స్ విలువైన వస్తువుల వివరాలను పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్, భువనగిరి ఆర్డిఓ అమరేందర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశర్లు, జిల్లా లీడ్ మేనేజరు రామకృష్ణ, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సిఇఓ విష్ణువర్ధన్ రెడ్డి, సెంట్రల్ జి.ఎస్.టి. అధికారి అభిలాష బిస్త్, ఇన్ కం టాక్స్ అధికారి శ్రీనివాసరావు, స్టేట్ సేల్ టాక్స్ అధికారి పద్మ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, ఇ. డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి - ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

పోషణ పక్షంలో భాగంగా మండలంలోని సుంకిశాల గ్రామంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగింది. తల్లులకు పోషకాహారం ఐ వై సి ఎఫ్ పద్ధతులు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి ప్లాస్టిక్ నిషేధం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం మరుగుదొడ్లు ఉపయోగించడం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రాంతీయ వంటలు ఉపయోగాల గురించి చెప్పడం జరిగింది. ప్రీస్కూల్ ప్రాముఖ్యత అలాగే ఆట పాట కథ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. బయటి ఆటలు లోపలి ఆటల వలన సూక్ష్మ కండరాల స్థూల కండరాల అభివృద్ధి చెందడం మేధోశక్తి పెరగడం ఇవన్నీ అంగన్వాడి స్కూల్ లోనే సాధ్యమవుతాయని వివరించారు. ప్రైవేటు స్కూలుకు దీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యను బోధించడం పౌష్టికహారం అందించడం తల్లులకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం బిడ్డ యొక్క పోషణ స్థితిని అంచనా వేయడం లోప పోషణకు గురైన పిల్లల తల్లులకు సరియైన పోషణ పద్ధతులు వివరించడం ఆరోగ్య సలహాలు సూచనలు ఇవన్నీ కేవలం అంగన్వాడీలోనే సాధ్యం కావున గ్రామంలోని ప్రతి ఒక్కరు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమాన్ని బండ తిమ్మాపురం పాటిమీదిగూడెం రాజ్య తండా మురికి తండా రత్య తండా గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ అంగన్వాడి టీచర్లు ఎడమ సుమతమ్మ సునీత భాగ్యమ్మ నాగమణి భారతి సరస్వతి ఆయమ్మలు పూలమ్మ ధనమ్మ చిన్నపిల్లల తల్లులు గర్భిణీ స్త్రీలు చిన్నారులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి...సిఐటియు జిల్లా నాయకులు యాకూబ్



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకులు యాకూబ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలం పరిధిలోని పోనుగోడు గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సంవత్సరాల తరబడి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న కార్మికుల సమస్యలు ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. అర్హులైన వారిని పంచాయతీ కార్యదర్శులుగా నియమించి, ఉద్యోగ భద్రతనిస్తూ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలలో మూడు, నాలుగు నెలలు కొన్ని గ్రామ పంచాయతీలో తొమ్మిది నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని ఈ పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, సత్యం, నాగరాజు, బాలకృష్ణ, హరీష్, వీరాస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో జాతీయ సమైక్యత

**అమనగల్లులో జిల్లాస్థాయి క్రికెట్ క్రీడాపోటీలు**

**ప్రారంభించిన తాళ్ల వెంకటేశర్లు**



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని శ్రీశ్రీశ్రీపార్వతిరామలింగేశ్వరస్వామి జాతరను పురస్కరిం చుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి క్రికెట్ క్రీడాపోటీలను మంగళ వారం దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు-అశోక కుమారి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ క్రికెట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో గెలుపు ఓటములను సమానంగా స్వీకరిం చాలన్నారు. జాతర సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలతో యువకుల నడుమ స్నేహ భావం పెంపందుతుందన్నారు. క్రీడలు మానసికఉల్లాసం కల్గిం చడంతోపాటు దేహాదారుడ్యా న్ని పెంపోంది స్తాయన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు దాతల సహకారంతో ప్రథమ బహుమతి కీ. శే. యాలికంటి లింగారావు జ్ఞాపకార్థం, మనువాళ్లు అనీష్, అఖిల్, రూ. 20,116, షిల్డ్, ద్వితీయ బహుమతి చిర్యాల కిరణ్ -జ్యోతి మిర్యాలగూడ రూ. 15,116, షిల్డ్, తృతీయ బహుమతి కీ. శే. కోలా వెంకటయ్య జ్ఞాపకార్థం కుమారులు కోలా వీరస్వామి, లక్ష్మణ్ రూ. 12,116, షిల్డ్, చతుర్ధ బహుమతి రామలింగ డయాగ్నస్టిక్స్ సెంటర్ అమనగల్లు రూ. 10,116, షిల్డ్ అందజేయడం జరుగుతుందన్నారు. విజేతలకు మార్చి 25 న బహు మతులు అందజేయడం జరుగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు , ఆలయధర్మకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పురాప్రముఖులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎక్స్-సర్వీస్‌మెన్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటి ఎన్నిక....!

**జనగామ జిల్లా అధ్యక్షులుగా చీర రవీందర్ రెడ్డి....!!**

**ప్రధాన కార్యదర్శిగా దరిపల్లి రవీంద్ర చారి....!!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి సమక్షంలో జనగామ మాజీ సైనికులు అందరూ మంగళవారం జనగామలో సమావేశమై నూతనంగా జిల్లా ఎక్స్ - సర్వీస్‌మెన్ అసోసియేషన్ కమిటిని ఎన్నుకున్నారు. జనగామ జిల్లా అధ్యక్షులుగా చిర్ర రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా దరిపల్లి అరవిందా చారి, సంయుక్త కార్యదర్శిగా కృష్ణమూర్తి, కోశాధికారిగా యూసుఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకటేశ్వర్లు, యూత్ అండ్ స్పోర్ట్స్ సెక్రట రీగా నరేష్, వీరనారి కార్యదర్శి గడ్డం కవితలను ఎన్నుకున్నారు.



# శానిటేషన్ నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించండి: బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్, అక్షిత బ్యూరో:**



శానిటేషన్ నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ లోని పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ తో పాటు వరంగల్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో నీటి సరఫరా సానిటేషన్ స్థితిగతులను కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోతన ట్రాన్స్ఫర్ స్టేషను పరిశీలించిన కమిషనర్ చెత్త తరలింపు విధానాన్ని, ప్లాంటు సామర్థ్యం, పనిచేసే విధానాన్ని ముఖ్య ఆరోగ్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరంగల్ బ్యాంక్ కాలనీ ప్రాంతం లో పర్యటించి స్థానికులను నీటి సరఫరా తీరు ను అడిగి తెలుసుకుంటూ ప్రతిరోజు ఎంతసేపు నీరు సరఫరా అవుతుంది ? నీటి సరఫరా తీరును అధికారులు పర్యవేక్షిస్తున్నారా? నీటి పన్నులు చెల్లించారా? అని క్షేత్ర స్థాయి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంత పరిధి లోని ఈఎస్ఎల్ఆర్ కు ఎన్ని నల్లా కనెక్షన్ లు ఉన్నాయని ఏ ఈ ని అడుగగా సుమారు 3 వేలు ఉన్నాయని తెలుపగా, సానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా ఇదే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది తో మాట్లాడిన కమిషనర్ ఉదయం ఎన్ని గంటలకు విధులకు హాజరవుతారని ?అడిగి తెలుసుకున్నారు,అనంతరం దేశాయి పేట గొల్ల వాడ లో పర్యటించి నీటి సరఫరా విధానాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఎల్ బి నగర్ పద్మనగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా తీరు ను స్థానికులను అడిగి తెలుసుకొని నీటి వృధా ను అరికట్టాలని, అవసరాల మేరకు నీటిని వినియోగించుకోవాలని ఆన్ ఆఫ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, లైన్ మెన్ లు ఎప్పటికపుడు లీకేజీలను అరికట్టెలా చూడాలని ఈ సందర్భం గా కమీషనర్ అన్నారు. కమిషనర్ వెంట ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ శ్రీనివాస్ సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య డిఈ లు సారంగం రంగారావు కృష్ణమూర్తి రవీందర్ ఏఈలు సౌజన్య సతీష్ సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ రాజ్ ధరమ్ సింగ్ ఎల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జావేద్ కు సముచిత స్థానం కల్పించాలి

## -డిసిసి అధ్యక్షులకు విద్యార్థి యువజన నాయకులు వినతి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**





గత వారంలో ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా జిల్లాలో పార్టీ ని అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మహమ్మద్ జావేద్ కు చోటు దక్కకపోవడం బాధాకరమని విద్యార్థి యువజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ గొంతుకగా జావేద్ తనదైన శైలిలో అధికార పార్టీపై విమర్శలు ఆరోపణలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించారని కేసులు బెదిరింపులు లను సైతం లెక్క చేయకుండా ప్రజా సమస్యలపై వెనక్కు తగ్గకుండా బలమైన కాంగ్రెస్ గొంతును వినిపించారని గుర్తు చేశారు. అలాంటి నికార్సైన నాయకులను పార్టీ గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో ప్రతిపక్ష నాయకులపై బీఆర్ఎస్ చేసిన కుట్రలను సైతం ఎలా ఎదుర్కున్నారో జిల్లా అధ్యక్షునిగా మీకు తెలియంది కాదని అలాంటి కష్టాన్ని సైతం పంటి బిగువున పెట్టుకొని పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కష్ట నష్టాలు పడ్డారని తీరా పార్టీ అధికారంలోకి వచ్చాక కష్టాన్ని గుర్తించక పోవడం శోచనీయమని అన్నారు. అసెంబ్లీ సీటు ఇస్తారేమో అని ఆశించిన తనకి ముమ్ముందు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆశపెట్టి నామినేటెడ్ పదవుల్లోనూ ఆయన సేవలు గుర్తించకపోవడం దారుణమని అన్నారు.పార్టీలో ఎప్పటి నుండో పని చేస్తూ పార్టీకే కట్టుబడి ఉన్న నాయకులను గుర్తించి వారికి సరైన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.లేదంటే కాంగ్రెస్ యువజన విద్యార్థి నాయకుల తరపున తదుపరి కార్యాచరణకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.

# ఘనంగా గౌతం జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లోని తిరుపతి,గీత, కుమారుడు గౌతమ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.మంగళవారం హనుమాన్ నగర్ లోని కాశిం యాదవ్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు కాలనీ అధ్యక్షులు ఏం.విఠల్ హాజరై అక్షింతలు వేసి గౌతమ్ ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు టీ.నర్సింలు, ఏక్ నాథ్ దున్గే,బాలు యాదవ్,మల్లేష్ యాదవ్,టైల్ శ్రీనివాస్,బస్సు రాము,కాశీం యాదవ్,రాములు, అప్పారావు, జోగారావు, కామరాజు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.




# వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్టీ మెగా ఉచిత వైద్యశిబిరం....

**ప్రారంభించిన బచ్చన్నపేట ఎస్సై కంకాల సతీష్....**

**కిసాన్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్.....**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామంలో వాస్విక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హెూప్ ఆప్ హ్యాండ్ వారి సౌజన్యంతో మల్టీ మెగా ఉచిత వైద్య శిబిరం స్థానిక రైతు వేదికలో నిర్వహించారు. ఇందులో ఊపిరితిత్తులు ,గుండె,శ్వాస సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఎక్స్రేలు తీసారు. బిపి,షుగర్, జనరల్ దంత,కంటి,రక్త పరీక్షలు నిర్వహించారు. ఎస్ ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇది ప్రజలకు ఉపయోగమైన కార్యక్రమం అని, అలాగే ఈ ఫౌండేషన్ వారు సిసి కెమరాల ఏర్పాటులో తమ వంతు కృషి చేసి నేరాల అదుపులో సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, నూకల నర్సిరెడ్డి, దునుకు వెలాద్రి, ఆముదాల మల్లారెడ్డి, ఆముదాల భూపాల్ రెడ్డి, వద్దేపల్లి మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, ఉప్పలపాటి హేమంత్, డా:కెన్నెడీ, జయరాజ్ గౌరవ సలహాదారు వేలాద్రి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు, సుమారు 560 మందికి వైద్యం అందించి వారికి కావలసిన మందులు ఉచితంగా అందించారు...

# రాయల కు శుభాకాంక్షలు తెలిపిన నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన రాయల నాగేశ్వరరావు ని వారి నివాసంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో ఎంపిడిఓలు, ఎంపివోలు యాక్షన్ ప్లాన్ రూపొందించాలి....!



## ప్రతి బుధవారం గ్రామ పంచాయతీ సెక్రటరీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయాలి....!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.....!!!

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, ప్రతి బుధవారం గ్రామ పంచాయతీ సెక్రటరీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయాలని, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జిల్లాలోని కలెక్టర్



కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి ఎంపిడివోలు, ఎంపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలోఈజేఎస్ లేబర్ వర్క్ పై రూ. 200 సగటు రేటును నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు. పది రోజుల్లో ఈజేఎస్ పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి మండలం నుంచి ఎంపిడిఓలు, ఎంపివోలు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. జిల్లాను పరిశుభ్రతలో ముందంజలో నిలపాలని పేర్కొన్నారు.గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలి గ్రామాల్లో శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు ఎంపీఓలు పర్యవేక్షించాలని, పూడికలు తీయించి, బావులు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అలాగే రోడ్లపై చెత్తను తొలగించాలని చెప్పారు.

### నిరంతరం తాగునీటి సరఫరా అందించాలి

ఎండాకాలం దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, తాగునీరుకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేపట్టాలని, ప్రతి వీటిపై ధృవీకరణ రిపోర్టును ఇవ్వాలని తెలిపారు.

### టాయిలెట్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలి

జిల్లాలో ( ఐ హెచ్ హెచ్ ఎల్) కింద పెండింగ్ లో ఉన్న 1127 టాయిలెట్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని, ఎప్పటికప్పుడు ఈ నిర్మాణ పనులను ఎస్బిఎం కోఆర్డినేటర్ లు పర్యవేక్షించి, వీటి నిర్మాణాలపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.

### నర్సరీల్లో మొక్కలకు నీరందించాలి

నర్సరీల్లోని మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని, ఫెన్సింగ్ పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠథామాల్లో పిచ్చి మొక్కలను తీయించాలన్నారు. పచ్చదనానికి మొక్కలను నాటి, నీరు అందించి వాటిని పర్యవేక్షించాలని వివరించారు. ఈ నెల 26 లోపు ఎంపిడిఓలు రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు.



### వంద శాతం పన్నులు వసూలు చేయాలి

జిల్లాలో 96 శాతం ఇళ్లు, నల్లా పన్నులు వసూలైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 24 వరకు 100 శాతం వసూళ్లు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. షాపులు, హోటళ్ళు, రెస్టారెంట్ ల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లేదంటే చట్ట ప్రకారం చర్యలు చేపట్టి షాపులను మూసివేయాలని పేర్కొన్నారు. సంబంధిత ట్యాక్స్ వివరాలను రిజిస్టర్ లలో నమోదు చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుప్రతి తరగతి నుంచి ముగ్గురు అమ్మలు ఈ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో ఉంటారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరకు రూ. 25,000 వరకు టెండర్లు లేకుండా సంఘాలతో అందిస్తామని, రూ. 25,000 నుంచి లక్ష వరకు ఎంపిడిఓలు ఆమోదించవచ్చని ఆయన తెలిపారు. అనంతరం పోషణ్ పఖ్వాడా కార్యక్రమం ఈ నెల 9 నుంచి 23 వరకు జరుగుతాయని అన్నారు. అదే విధంగా పోషణ్ పఖ్వాడా పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిపివో రంగాచారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీడబ్ల్యూఓ జయంతి, డీఆర్డీవో మొగులప్ప, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని కనిక కామ్రేడ్ స్వరాజ్యం....పోరాట స్ఫూర్తితో ఇండ్లస్థలాలు సాధించుకోవాలి....

## ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఇర్రి అహల్య....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట భూ పోరాట కేంద్రంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి సభ మండల నాయకురాలు చంద్రకళ అధ్యక్షతన జరిగింది. కామ్రేడ్ స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేద ప్రజల కోసం భూస్వాములకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని పేదలకుభూములు దక్కాలని ప్రజలకు మహిళలకు సమాన హక్కులు కావాలని దొరల పీడనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రజల బాధలనే బతుకమ్మ పాటల రూపంలో పాటల రూపంలో చైతన్యపరిచి బాంచన్ దొర అని ప్రజల్ని బంధువులు చేత పట్టించి ప్రజలను సమీకరించి భూస్వాములను గడగడలాడించిన దీశాలి స్వరాజ్యం అన్నారు.తన 13వ ఏటనే తుపాకులు పట్టి గెరిల్లా దళాలకు దళ కమాండర్ గా పనిచేసింది అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలే ఎజెండాగా అసెంబ్లీలో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం తన గొంతుకనువినిపించిన గొప్ప పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. మహిళల హక్కుల కోసం ఉద్యమాలు నిర్మించి పోరాడిందన్నారు. కానీ పోరా డి సాధించుకున్న హక్కులు చట్టాలు నేటి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్న నేటికీ పేదలకు ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతూ మహిళలు పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలపై పోలీసులచే దాడులు చేయిస్తూ మహిళలని చూడకుండా అసభ్యంగా ప్రవర్తిస్తూ దాడులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములు ప్రజా ప్రతినిధులు భూస్వాములు ఆక్రమించుకున్న పట్టించుకోని పోలీసులు



నిరుపేదలు గజం జాగ కోసం గుడిసెలు వేసుకుంటే వాళ్లపై కేసులు దాడులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రభుత్వం పేదలేసుకున్నటువంటి గుడిసెలకు అధికారికంగా పట్టాలి ఇచ్చి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. మహిళలంతా ఏకమై ఐక్యంగా ఇల్లు వచ్చేంతవరకు పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చీర రజిత, కొండా వరల క్ష్మి, మండల కమిటీ సభ్యులు టి. వెంకట్ అవ్వ, శోభ, బుచ్చ మ్మ, పద్మ,, పపుష్పలక్ష్మి, మల్లమ్మ ,మహిళలు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులు పరిష్కరించాలి

- అక్రమ కార్యకలాపాలు, ఓపెన్ డ్రింకింగ్, జూదం ను అరికట్టాలి.
- రోడ్డు భద్రతకు కఠిన చర్యలు తీసుకోవాలి.
- అనుమతి పత్రాలు లేకున్నా, మద్యం మత్తులో, నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేస్తే వాహనాలు సీజ్ చేయాలని.

సమీక్షా సమావేశం నందు సూర్యాపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే





**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ గారు సూర్యాపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా పెండింగ్ కేసులు, ఎన్ఫోర్స్మెంట్, తనిఖీలు, డయల్ 100 పిర్యాదులపై స్పందన, నిఘా నేత్ర ఏర్పాటు, దొంగతనం కేసులు రికవరీ, రోడ్డు భద్రత చర్యలు మొదలగు అంశాలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సంద్భంగా ఎస్పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పెండింగ్ కేసులు వెంగ పరిశీలించాలని, కోర్టు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని తెలిపినారు. డయల్ 100, పిర్యాదుల పై స్పందన వేగంగా ఉండాలని బ్లూ కొట్స్ సిబ్బంది విధులు సమర్ధంగా నిర్వహించాలని కోరారు. రోడ్డు భద్రత విషయంలో నిత్యం తనిఖీలు చేస్తూ ఎన్ఫోర్స్మెంట్ కటినంగా నిర్వహించాలని, మద్యం మత్తులో, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే జరిమానా తో పాటుగా వాహనాలు సైతం సీజ్ చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటుగా ఇతర ప్రధాన పట్టణ కేంద్రాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రెగ్యులేషన్ చేయాలని అన్నారు, రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం సంభందిత అధికారులతో సమన్వయంగా పని చేస్తూ ప్రమాదాలకు గల కారణాలకు నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓపెన్ డ్రింకింగ్, అక్రమ రవాణా, అక్రమ కార్యకలాపాల పై, గంజాయి రవాణా, వినియోగం పై చట్టపరమైన చర్యలు తీసుకుని వాటిని నివారించడం కోసం అనుక్షణం కృషి చేయాలని అన్నారు. సిబ్బంది టీమ్ వర్క్ చేస్తూ, ప్రజలతో మంచి సంభందాలు కలిగి లక్ష్యం కోసం పని చేయాలని కోరినారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పటిష్టంగా ఎన్నికల నియమావళి అమలు చేయాలని, సిబ్బంది అందరూ బాగా పని చేయాలని అన్నారు. ఎన్నికల సభంద కేసుల్లో ఉన్న వారిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశం నందు సూర్యాపేట సబ్ డివిజన్ డి స్ పి. రవి, డి సీ ఆర్.బి డిఎస్పి మట్టయ్య, సీఐ లు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, డిసిఆర్బి, ఐటి కోర్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ ఆదేశాలతో పేరుకుపోయిన డ్రైనేజీలు క్లీన్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంత్రి కొండా సురేఖ దంపతుల ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి మండి బజార్ లో పేరుకుపోయిన చెత్త చెదారం ప్రొక్లినర్ సహాయం మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది తో క్లీన్ చేయించి మోరీల పైపులు వేయిస్తున్న మండి బజార్ మర్చంట్స్ యూనియన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సయ్యద్ వసీమ్ 22 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రంజాన్ నెల సందర్భంగా అత్యధిక ముస్లిం సోదరులు మసీదులు,హొటళ్ళు ఈ ప్రాంతం లోనే వుండడం ఎక్కువ రద్దీ ప్రాంతము కావడం వలన చెత్త బాగా పేరుకుపోతుంది ఇదే విషయమై మంత్రి ఆదేశాల మేరకే సిబ్బంది సహకారం తో పనులు పూర్తి అయినట్లు తెలిపారు కార్యక్రమం లో మునిసిపల్ జవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మినీ అండర్ పాస్ వద్ద ట్రాఫిక్‌కి చెక్ పెట్టిన ఎస్ఐ సాయిరాం

- మినీ అండర్పాస్ నుంచి ఫోర్ వీలర్స్ వెళ్లకుండా స్టాపర్స్ ఏర్పాటు
- ట్రాఫిక్ తిప్పలు తప్పాయంటు ఆనందం వ్యక్తం చేస్తున్న ద్విచక్ర వాహనదారులు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిది:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 65 నెంబర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై రిజిస్ట్రేషన్ ఆఫీస్ సమీపంలో ఉన్న మినీ అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ కు సమస్యకు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం సమయంలో మినీ అండర్ పాస్ నుంచి ఫోర్ వీలర్స్, ఆటోలు వెళుతుండడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. దీంతో విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మినీ అండర్ పాస్ నుంచి మద్యకు ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్లేలా స్టాపర్స్ ను ఏర్పాటు చేసి ఫోర్ వీలర్స్, ఆటోలు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. దీంతో అండర్ పాస్ నుంచి రోడ్డు దాటేవారికి ట్రాఫిక్ సమస్యలు తొలగి ప్రయాణం సాఫీగా సాగానుంది. మినీ అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ ను నియంత్రించేందుకు స్టాపర్స్ ఏర్పాటు చేయడం పట్ల వాహనదారులు ప్రజలు ఆనందంగా వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాంకు కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగులు,వయో వృద్దులు ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలి: ఏ.ఆర్.ఓ,బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే




**వరంగల్,అక్షిత బ్యూరో:**

దివ్యాంగులు ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని ఏ.ఆర్. ఓ ,జిడబ్ల్యూఎంసీ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సాధారణ లోక్ సభ ఎన్నికల నేపద్యం లో స్వీప్-2024 (సిస్టమాటిక్ ఓటర్ ఎద్యుకేషన్ %ఽ% ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) కార్యక్రమం లో భాగం గా మంగళవారం వరంగల్ జిల్లా పరిధి ఐ ఎం ఎ హాల్ లో దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ లకు ఓటు హక్కు వినియోగం పై ఏర్పాటు చేసిన చేసిన అవగాహన కార్యక్రమానికి కమీషనర్ ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భం గా ఏ.ఆర్. ఓ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు వేయడానికి దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంప్ ల ఏర్పాటు ప్రత్యేక క్యు లైన్లు తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, వరంగల్ తూర్పు నియోజక వర్గం లో సుమారు 12 వేల మంది దివ్యాంగ ఓటర్ లు ఉన్నారని, ఓటు హక్కు వినియోగించు కోవడాన్ని బాధ్యత గా భావించాలని కమీషనర్ తెలిపారు.

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో ప్రేమ్ నగర్ బస్తీ నుండి మంగళ వారం రోజు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. కొండాపూర్ నుండి మహిళ నాయకురాలు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్,టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్.నల్ల సంజీవ రెడ్డి ,జాయింట్ సెక్రటరీ ఎం.తిరుపతి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు పి.దినేష్ రాజ్,నాయకులు మనెపల్లి సాంబశివరావు,పల్లపు సురేందర్,వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి, ( పభాకర్, గోపాల్, నర్సింహ రాజు,కిరణ్,జగదీశ్,గోపాల్ నాయక మహిళలు అస్మా,రి జ్వాన, షేనాసా, సమీరా,సలమ,ఆశ బేగం, ఆసరా, తస్లీమ్, మీనా, సారా తదితరులు పాల్గొన్నారు..

## బేగంపేట్ విమనాశ్రయంలో వీడ్కోలు పలికిన బిజెపి శ్రేణులు...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల సభ ముగించుకొని ఢిల్లీకి బయలుదేరిన భారత ప్రధాని నరేంద్ర మోడీని కూకట్ పల్లికి చెందిన పలువురు బిజెపి నాయకులు మంగళవారం కలిసి వీడ్కోలు పలికారు. కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు మాట్లాడుతూ బేగంపేట విమానాశ్రయంలో ప్రధాని మోడీని కలిసే అవకాశం లభించిందాని నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ దేశం సురక్షితంగా సుభిక్షంగా ఉండాలంటే మోడీ ప్రభుత్వం 400 వందల పైచిలుకు మెజారిటీ కచ్చితంగా సాధించాలని వికసిత్ భారత్ లక్ష్యంగా దృఢ సంకల్పించిన నరేంద్ర మోడీతో నేను ప్రయాణిస్తానని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని కిష్టాపురం శివారు అద్దంకి-నార్కట్ పల్లి రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని భూక్య నాగు నాయక్ (22) మృతి చెందగా, రత్నావత్ దావీద్ తీవ్ర గాయాలపాలయ్యడు. దామరచర్ల మండలం లావూరిబిక్యా తండా కు చెందిన మృతుడు నాగు నాయక్ శుభకార్యాలకు డెకరేషన్ పనులు నిర్వహిస్తూ ఉంటాడని, అతని వద్ద సహాయకుడిగా బాలాజీనగర్ తండాకు చెందిన స్నేహితుడు దావీదు పనిచేస్తూ ఉంటాడని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ కెనరేష్ తెలిపారు. డెకరేషన్ సామాను కోసం సోమవారం మిర్యాలగూడ వెళ్లి తిరిగి రాత్రి బైక్ పై ఇంటికి వెళుతుండగా కిష్టాపురం సమీపంలో గుర్తుతెలియని వాహనం వెనుక నుండి బలంగా వారిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో నాగునాయక్ అక్కడికక్కడే మృతిచెందగా, దావీదును మెరుగైన చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. మృతుని బావ ధరావత్ సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేశారు.

# నైజాం సర్కార్‌పై సింహ స్వప్నంలా పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యం

### -సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

**చేర్యాల,మార్చి 19 అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం సర్కారుపై సింహ స్వప్నంలా పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా, చేర్యాల పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు, అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలను దృఢంగా నమ్మి 16 ఏళ్ళ వయసులో నే తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాల్గొన్నారని అన్నారు. తర్వాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకొనిచేర్చుకొని, వారికి శిక్షణ ఇవ్వటంలో ఆమె కీలక పాత్ర పోషించాలని, ఆమె 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై శాసనసభలో సైతం ఆమె అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వాలు గడగడలాడేవన్నారు. నైజాం నవాబు పాలనలో అరాచకాలు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని మల్లు స్వరాజ్యం ముందుండి నడిపించారన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలోని కమ్యూనిస్టులు పదిలక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. నాటి దొరలు, భూస్వాములు,1945 -48 సంవత్సరాల్లో సాయుధ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించి నైజాం సర్కార్ పై సింహ స్వప్నంలా పోరాడి గడగడ లాడించిన వీర వనిత మల్లు స్వరాజ్యమని కొనియాడారు. ముత్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపెల్లి సత్తి రెడ్డి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, జిల్లా కమిటి సభ్యులు బద్దీపడిగే కృష్ణా రెడ్డి, బండకింది అరుణ్, పట్టణ నాయకులు ఇప్పకాయల శోభ,రమా,నురూబీ, లావణ్య,అస్గర్,రంజిత్ రేడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అవగాహన కోసం ఫుడ్ ఫెస్టివల్ అవసరం...

### సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాల చైర్మన్ గొట్టముక్కల పెద్ద భాస్కరరావు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థుల అవగాహన కోసం ఫుడ్ ఫెస్టివల్ ను కళాశాలలో ఏర్పాటు చేయడం అవసరం అని సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాల చైర్మన్ గొట్టముక్కల పెద్ద భాస్కరరావు పేర్కొన్నారు. మంగళవారం కూకట్పల్లిలోని సిద్ధార్థ ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆహార వితరణ సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని కళాశాల చైర్మన్ గొట్టముక్కల పెద్ద భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని దీనివల్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు తాము స్వయంగా తయారు చేసిన వంటకాలను తీసుకువచ్చి తోటి విద్యార్థులకు వితరణ చేసి దాని నుండి వచ్చిన ఆదాయాన్ని సమాజ సేవకు ఉపయోగించడం అభినందనీయమని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుసూదన్ రావు, అరవింద్ రావు, ప్రిన్సిపాల్ పద్మప్రియ,చంద్రశేఖర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి...

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అనుమానాస్పద లావాదేవీలను బ్యాంకర్లు గుర్తించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం నాడు, కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయిలో బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాభై వేల నుంచి పది లక్షల మధ్య డబ్బుల లావాదేవీలు జరిగితే కచ్చితంగా రసీదు ఉండాలని పేర్కొన్నారు. 10 లక్షల పైన లావాదేవీలు ఉంటే ఆదాయ పన్ను శాఖ పరిధిలోకి వెళ్తుందని చెప్పారు. జిల్లాలో దాదాపుగా 86 ఏటీఎంలు ఉన్నాయని, వాటిల్లో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఏజెన్సీలు పెద్ద మొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈఓ నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. లాకర్స్ లో గోల్డ్ ను పర్యవేక్షించి, క్యాష్ జెనరేట్ చేయడానికి క్యూఆర్ కోడ్ ను ఉపయోగించాలని, వెహికిల్ నంబర్ లను తనిఖీ చేయాలని వివరించారు. అలాగే ప్రతి రోజూ క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. అనంతరం పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎలాంటి ఉల్లంఘనలు, సంఘటనలు చోటు చేసుకున్న సి-విజిల్ యాప్ లో రిపోర్ట్ చేయాలని సూచించారు. పబ్లిక్ అండ్ ప్రైవేట్ స్థలాల్లో సమావేశాలు నిర్వహించాలన్న, గోడలపై రాతలు రాయాలన్న, ఫ్లెక్సీ లు, లౌడ్ స్పీకర్లు తదితర అంశాలపై సువిధా పోర్టల్ లో అనుమతి తప్పనిసరిగా పొందాలని ఆయన సూచించారు. ఏప్రిల్ 15 వరకు ఫార్మ్-6 లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. 85ం ఏళ్ల వారు 12%ౚ% ఫార్మ్ లో ఆర్డీఓ ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలని, వారికి ఇంటి నుంచి ఓటు వేసేందుకు అవకాశం లభిస్తుందని చెప్పారు. ప్రార్ధన మందిరాల చోట్లలో ఎలాంటి ప్రచారాలు చేయకూడదని తెలిపారు. అనంతరం జిల్లాలోని ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్ యజమానులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎలక్షన్ పోస్టర్లు, పాంప్లెట్, ఫ్లెక్సీలు, యాడ్ లు, పేరు, అడ్రస్ లేకుండా ప్రింట్ చేయకూడదని, లౌడ్ స్పీకర్లు, రోడ్డు షోలపై అనుమతి పొందాలని తెలిపారు. ఎవరైనా ఈ నియమ నిబంధనలను వ్యతిరేకిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఎల్డీఎం శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్,పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, బ్యాంకర్లు, ప్రింటర్ యజమానులు, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

